ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H 543

Date = 18-2-70

ఉదయం

Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

12/1415

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 10 :: సంచిక 224 | విజయవాడ, ఫిబ్రవరి 17, 1970 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

కొత్త చిట్టీలు
మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు-1 & విజయవాడ-2

బీహార్‌లో ముగ్గురు సభ్యులతో మిశ్రమ మంత్రివర్గం

అధికారపక్షం కాంగ్రెసు నాయకులు శ్రీ దరోగారాయ్ నాయకత్వాన ప్రమాణస్వీకారం

పాట్నా, ఫిబ్రవరి 16— అధికార పక్షం కాంగ్రెసు నాయకులు శ్రీ దరోగారాయ్ నాయకత్వాన ముగ్గురు సభ్యులుగల మంత్రివర్గం నేడు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

నూతన మంత్రివర్గంలో శ్రీ రాయ్, అధికార పక్షం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకులు శ్రీ కెదార్ పాండే, అఖిల భారత ఝార్ఖండ్ పార్టీకి చెందిన బగమ్ సుంబ్రుయి వున్నారు.

గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో వీరిచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు

రాజభవనంలో నేటి సాయంత్రం జరిగిన ప్రమాణ స్వీకార ఉత్సవానికి కేంద్ర రక్షణోత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, కేంద్ర విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ జహనారా జయపాల్‌సింగ్, బీహార్ అధికారపక్షం కాంగ్రెసు నాయకులు శ్రీ ఎ. పి. శర్మ, కమ్యూనిస్టు పార్టీ లెజిస్లేచర్ విభాగం నాయకులు శ్రీ సునీల్ ముఖర్జీ, పి.ఎస్.పి. నాయకుడు శ్రీ సురాజ్ నాగ్వాన్ చౌదరి హాజరయ్యారు.

శ్రీ రాయ్ ఆయన సహచరులు హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు

శ్రీ దరోగారాయ్‌ని ముఖ్యమంత్రిగా నియమించడం భారతదేశపు రాజ్యాంగ చరిత్రలో మరొక "నల్లని అధ్యాయమని ప్రతిపక్షం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అంబికా చరణ్‌సింగ్ నేడు పేర్కొన్నాడు.

కేంద్రంతోవున్న వాళ్ళు తమ పార్టీ ప్రయోజనాలకోసం ఏ విధంగా అధికారాన్ని వినియోగించుకొనేది ఇప్పుడు స్పష్టంగా వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నాడు.

ప్రజాస్వామ్య శక్తులు ఈ సవాలును స్వీకరించి, ప్రజాస్వామ్య విలువను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ తివారికి ఎస్.ఎస్.పి పార్లమెంటరీబోరు ఆదేశం

గవర్నరును కలుసుకొని సంయుక్త విధాయక్‌దళ్ సభ్యుల జాబితాను సమర్పించవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్మన్ శ్రీ రామసేవక్ యాదవ్ ఆదేశించాడు.

ఆదేశం గల లేఖను నేటి మధ్యాహ్నం శ్రీ తివారీకి అందజేశారు.

శ్రీ దరోగారాయ్‌కి గవర్నర్ ఆహ్వానం

పాట్నా, ఫిబ్రవరి 16— మంత్రివర్గం నిర్మించవలసిందిగా కోరుతూ బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో అధికార కాంగ్రెస్ లెజిస్లేచరీ పార్టీకి, మరి అయిదు పార్టీల మిశ్రమ వర్గానికి నాయకుడైన శ్రీ దరోగా ప్రసాద్ రాయ్‌ను నేడు ఆహ్వానించారు.

మంత్రివర్గ ప్రమాణస్వీకార మహోత్సవం నేటి సాయంత్రం అయిదు గంటలకు జరుగుతుంది.

గవర్నర్ వంపిన ఆహ్వాన లేఖ శ్రీ దరోగాప్రసాద్‌రాయ్‌కి నేటి మధ్యాహ్నం రెండు గంటలకు అందింది.

అంతకుముందు నేటి ఉదయం శ్రీ రాయ్ గవర్నర్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

అధికార కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునికి శ్రీ కనుంగో వ్రాసిన లేఖలో ఇలా వున్నది :

"మంత్రివర్గ నిర్మాణం చేయవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానించడానికి సంతోషిస్తున్నాను. మంత్రుల పేర్లను సమర్పించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రివర్గ ప్రమాణ స్వీకారమహోత్సవం సాయంత్రం అయిదు గంటలకు రాజభవన్ వద్ద జరుగుతుంది."

నేటి సాయంత్రం ప్రమాణ స్వీకారం చేసే మంత్రుల సంఖ్యను, అరుపారీల ప్రతినిధుల సమావేశం అనంతరం నిర్ణయించగలమని శ్రీ రాయ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

పొత్తుకుదుర్చుకొన్న పార్టీల పేర్లు. అధికార కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టుపార్టీ, పి. ఎస్. పి., శోషిత్‌దళ్, ఝార్ఖండ్ పార్టీ, బి. కె. డి.

పి. ఎస్. పి; కమ్యూనిస్టు పార్టీలు ప్రస్తుతానికి మంత్రివర్గంలో పాల్గొనబోవు.

రాష్ట్రపతి పాలన రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 బీహార్‌లో రాష్ట్రపతి పాలన తొలగిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడొక ప్రకటనపై సంతకం చేశారు.

1969 జులై నాలుగవ తేదీన రాష్ట్రపతి విధించిన రాష్ట్రపతి పాలన నేటితో తొలగిపోతుంది.

రాష్ట్రపతి ఆదేశంలో ఇలా వున్నది :

"బీహారుకు సంబంధించి రాజ్యాంగంలోని 356 ఆర్టికల్ క్రింద 1969 జులైలో జారీ చేసిన ఉత్తరువును తొలగిస్తున్నాను."

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ఇప్పుడు అవకాశాలు మెరుగైనాయని బీహార్ గవర్నర్ నుంచి రెండవ నివేదిక అందగానే రాష్ట్రపతి ఉత్తరువు జారీ చేశారు.

టెలిఫోన్ బిల్లులు చెల్లించని ప్రభుత్వ కార్యాలయం

వనాజి, ఫిబ్రవరి 16— బిల్లులు చెల్లించలేదన్న కారణంపై కేంద్ర పాలిత ప్రాంతమైన గోవా ప్రభుత్వ కేంద్ర కార్యాలయం సచివాలయ టెలిఫోన్ కనెక్షన్‌ను తీసివేశారు.

అక్కడ కనెక్షన్ తీసివేసిన టెలిఫోన్స్ 35 వున్నాయట. అవు నెలల కాలంలో బిల్లులు చెల్లించనందున టెలిఫోన్ కనెక్షన్ తీసివేయడం ఇది రెండవసారి.

1969 మార్చి నాటికి చెల్లించవలసివున్న 12 వేల రూపాయలు ఇంత వరకు చెల్లించలేదని, మూడు రోజుల క్రింద కనెక్షన్స్ తీసివేయడం జరిగిందని టెలిఫోన్ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

డిపార్టుమెంట్ చర్య తొందరపాటు చర్య అని ప్రభుతం ప్రతినిధి ఒకరు అన్నారు.

పాకిస్తాన్‌కు బాన్ ఆయుధ సహాయం యుద్ధంలేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— పాకిస్తాన్‌కు బాన్ ఆయుధ సహాయం చేస్తున్నదన్న విషయాన్నిపట్టిన జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్ షెల్ నేడు ఖండించాడు.

ఆఫ్రికా విమోచనోద్యమానికి వ్యతిరేకంగా ఉపయోగించడానికి విలుగా ఎత్తిన జర్మనీ దక్షిణాఫ్రికాకు అణు రహస్యాలను అందచేస్తున్నట్టు వచ్చిన వార్తలు పూర్తిగా అసత్యమైనవని ఆయన అన్నారు.

ఎస్పెమ జర్మనీ, బవేరియా రాజ్య సమితివారి అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని పూర్తిగా పాటిస్తున్నారని ఆయన విశదపరచారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లుపై చర్చ ప్రారంభం

రాష్ట్రశాసన సభలో ప్రతిపక్షం తీవ్ర ప్రతిఘటన : శ్రీ వావిలాల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16—

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లుపై నేడు రాష్ట్ర శాసనసభలో చర్చ ప్రారంభమైంది. బిల్లును ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిరసనగా సభనుంచి వాకౌట్ చేశారు.

రాష్ట్ర శాసనసభలో ఇటువంటి అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లు ఒక్కటీ చర్చించలేదని వర్ణించి, దానిపై చర్చ జరిగే సమయంలో సభలో ఉండటం తనకు బాధ కలిగిస్తుందని శ్రీ గోపాల కృష్ణయ్య చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, ఈ బిల్లు ఎందుకు అవసరం లేదో, ఏ అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి, చట్టాలను దిక్కరించకుండా వ్యక్తులను అరికట్టడానికి మామూలు చట్టాలు ఎ విధంగా సరిపోతాయో వివరించారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడమే ప్రభుత్వ ఉద్దేశమని కూడా ఆయన చెప్పారు.

ప్రతిపక్షం కాంగ్రెస్ ఉపనాయకుడు శ్రీ గోగినేని సత్యనారాయణ మాట్లాడుతూ, బిల్లులోని కొన్ని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అనేక రకాల వ్యాఖ్యానాలకు అవకాశం ఉంటుందని చెప్పారు.

ప్రజాస్వామిక ఆందోళనలను అణచివేయడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ప్రభుత్వం ఎలా ఉపయోగిస్తుందో తనకు స్వానుభవమేనని చెప్పి, ప్రజలు ఈ చట్టానికి సాధారణంగా వ్యతిరేకమని శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

శ్రీ మాలె వెంకటనారాయణ (కాం), చర్చలో పాల్గొంటూ, రాష్ట్రప్రభుత్వం సక్రమంగా నడిచేందుకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అవసరమన్నారు.

రాష్ట్రంలో పరిపాలనా యంత్రాంగం, శాంతి భద్రతలు అత్యావశ్యమని శ్రీ రాజగోపాలాచారి అభిప్రాయాలను ప్రస్తావించి, ఈ చట్టం అవసరమన్నారు.

గిరిజనులకు సంబంధించిన భూసమస్యను పరిష్కరించడానికి, ఆక్రమదారులను తొలగించడానికి ఈచట్టం అవసరమన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎ. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లులోని కొన్ని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అనేక రకాల వ్యాఖ్యానాలకు అవకాశం ఉంటుందని చెప్పారు.

పొత్తుకుదుర్చుకొన్న పార్టీల పేర్లు. అధికార కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టుపార్టీ, పి. ఎస్. పి., శోషిత్‌దళ్, ఝార్ఖండ్ పార్టీ, బి. కె. డి.

పి. ఎస్. పి; కమ్యూనిస్టు పార్టీలు ప్రస్తుతానికి మంత్రివర్గంలో పాల్గొనబోవు.

(మిగతా 4 వ పేజీలో)

విశాఖ పట్టణంలో కూడా ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

మైసూరు, తమిళనాడులలో రెండు కర్మాగారాలు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— కొత్తగా మూడు ఉక్కు ఫ్యాక్టరీలను దక్షిణాది ప్రాంతంలోనే నెలకొల్పే సమస్యపై కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ మూడు ఫ్యాక్టరీలు తమిళనాడులోని సేలం, మైసూర్‌లోని గోవా - హోస్పేట ప్రాంతం, ఆంధ్రలో విశాఖపట్టణంలో నెలకొల్పవచ్చును.

బొకారో, భిలాయ్ కర్మాగారాల ఉత్పాదక శక్తిని పెంచడంతోపాటు కొత్తగా ఈ ఫ్యాక్టరీలు నెలకొల్పుతారు.

ప్రభుత్వం తొలుత ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికే అంగీకరించినట్టు తెలుస్తున్నది.

బొకారో, భిలాయ్ ఫ్యాక్టరీల విస్తృతీకరణ కార్యక్రమం ముగిసిన తరువాతనే ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పుతారు.

సేలం, విశాఖపట్టం, గోవా-హోస్పేట ప్రాంతాలలో నెలకొల్పబడే ఫ్యాక్టరీలను ఇంజనీరింగ్ డిజైన్ బ్యూరోవారు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి సాంకేతికంగా అనువైన స్థలాలను నిర్ణయించే కార్యక్రమంలో నిమగ్నమై వుంది.

ఉత్పత్తిచేసే ఉక్కుకు గిరాకీ తెచ్చిపెట్టే నౌకాశ్రయాలకు సమీపంలోనే నెలకొల్పాలన్న అంశానికి ప్రభుత్వం ప్రాధాన్యం నిస్తున్నది.

ప్రపంచ మార్కెట్టులో మనదేశం నిచ్చింది.

ఒంగోలు జిల్లా ఏర్పాటు బిల్లు

ప్రవేశపెట్టడానికి రాష్ట్ర అసెంబ్లీ అనుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 గజపతి నగరం తాలూకా, ఒంగోలు జిల్లా ఏర్పాటు బిల్లును ప్రవేశపెట్టడానికి నేడు రాష్ట్ర అసెంబ్లీ రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి అనుమతి

"ఏడు గజాల చీర అయిదు గజాలు చేశావు. నల్లజెండాల కోసం అమ్మలేదుగదా ?"

దానాంగ్ సమీపంలో తీవ్ర సమరం

145 మంది వియత్కాంగ్ సైనికుల మృతి

సైగాన్ ఫిబ్రవరి 16— దానాంగ్ సమీపంలో దక్షిణ వియత్నాం సైనికులకు, వియత్కాంగ్ సైనికులకు మధ్య నిన్న జరిగిన పోరాటంలో 145 మంది వియత్కాంగ్ సైనికులు మరణించినట్టు దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పన్నెండు వందలమంది దక్షిణ వియత్నాం సైనికులు, వెయ్యిమంది వియత్కాంగ్ సైనికులు ఈ పోరాటంలో పాల్గొన్నారు. దక్షిణ వియత్నాం సైనికులకు అండగా ట్యాంకులు కూడా యుద్ధంలో పాల్గొన్నాయి.

అసెంబ్లీనుంచి తెలంగాణా ఫ్రంట్ సభ్యుల వాకౌట్

మృతవీరుల స్మారక చిహ్నాలపై మంత్రి సమాధానానికి తీవ్ర నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16—

తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు నేడు అసెంబ్లీనుంచి వాకౌట్ చేశారు. వీరికి ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నాయకత్వం వహించారు.

తెలంగాణా ఉద్యమంలో అసువులుబాసిన వీరుల స్మారక చిహ్నాలను జంటనగరాలలో నెలకొల్పే విషయమై మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి ఇచ్చిన అసంతృప్తికరమైన సమాధానాలకు నిరసనగా వీరు వాకౌట్ చేశారు.

బడ్జెట్ సమావేశం ప్రారంభమైన తర్వాత వీరు వాకౌట్ చేయడం ఇది నాల్గవసారి. తరువాత ఎన్.ఎస్.పి. రిపబ్లికన్ పార్టీ సభ్యులు కూడా వాకౌట్ చేశారు.

ఈ సందర్భంలో ప్రతిపాదించబడిన సావధాన తీర్మానానికి మంత్రి జవాబు చెబుతూ, హైదరాబాద్ కార్పొరేషన్‌వారు తెలంగాణా మృతవీరుల స్మారకార్థం హైదరాబాద్‌లో ఒకటి, సికిందరాబాద్‌లో ఒకటి-రెండు చిహ్నాలను నెలకొల్పాలనితీర్మానించారని, జాతీయ ప్రాధాన్యం లేని వారి స్మారక చిహ్నాలు నెలకొల్పాలని తీర్మానించడంవల్లను, మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందని స్థలాలలో వాటిని ఏర్పాటుచేయాలని నిర్ణయించినందువల్లను తీర్మానం సక్రమమైనది కాదని వివరించారు.

తొలుత మంత్రి ప్రసంగిస్తూ ఈ విషయమై సభ్యులు ప్రస్తావించిన అభిప్రాయాలను పరిశీలించగలమని పేర్కొన్నారు. ఒక దశలో, క్లిష్టపరిస్థితి నుంచి తప్పించుకోడానికి మంత్రి ప్రయత్నిస్తూ, కార్పొరేషన్‌ట షోకాజ్ నోటీసు జారీచేసే నప్పటికి తీర్మానాన్ని రద్దుచేయలేదని చెప్పారు.

అయితే ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ జి. రాజారామ్ తమ ప్రసంగంలో, మంత్రి సభను తప్పుదారిని పట్టిస్తున్నట్టు ఆరోపించారు. షోకాజ్ నోటీసు వల్ల తీర్మానం అమలును నిలిపివేయడం జరిగిందని వారు చెప్పారు.

శ్రీ మానిక్‌రావు ప్రసంగిస్తూ, "ఏమైనా సరే" స్మారక స్థూపాల నిర్మాణానికి శంకుస్థాపన జరిపే కార్యక్రమాన్ని కార్పొరేషన్ చేపడుతుందని హెచ్చరించాడు

సమస్యను పరిశీలించగలమని మంత్రి అన్నప్పుడు వెంటనే శ్రీ పట్టి అందుకొని "ఇది జహాంగీర్ నవాబుగారి రాజ్యం కాదు, ఏమో చూస్తాం, ఆలోచిస్తాం అనటానికి" అని అన్నాడు.

శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణా అంటానేగా ప్రాణాలు కోల్పోయినవారిఎట్ల చిన్న, పెద్ద జాతకమ్యం లేదని, వారి జాతీయనేతలు కాకపోవచ్చునని అయినప్పటికి వారి పంథాలో వారు గొప్ప వారేనని విశదీకరించారు.

అదే సమయంలో శ్రీ రాజారామ్ లేచి "వారు జాతినేతలు కాకపోతే పదవుల కోసం పాటుపడే ఈ మంత్రులా నాయకులు" అని ఆందోళన పూరిత స్వరంతో అన్నాడు.

శ్రీ కె. ఎస్. నారాయణ మాట్లాడుతూ, మున్సిపల్ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించినప్పుడే కార్పొరేషన్ వ్యవహారాలలో జోక్యం కల్పించుకోడానికి ప్రభుత్వానికి హక్కు వున్నదని, అయితే ఇది అట్టి సమస్య కాదని వాదించాడు.

ఎత్తి గ్రామంలో శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాల స్థానానికి అనుమతించినప్పుడు. అదే విధమైన సమస్యపై తమ ప్రాణాలు త్యాగంచేసిన వారికి స్మారక చిహ్నాలను నెలకొల్పడంవల్ల ప్రభుత్వపు అభ్యంతరం అర్థంకాని కలిగిస్తున్నదన్నారాయన

బిటన్‌లో కాఫీ వాడకం పెరుగుదల

లండన్, ఫిబ్రవరి 16— మామూలుగా త్రాగే టీకంటె కాఫీని బ్రిటిష్ ప్రజలు హెచ్చుగా సేవిస్తున్నారు.

నిజానికి టీసేవ వారి జాతీయ అభిమాన పానీయం.

వర్తక మండలి నిన్న విడుదలచేసిన గణాంకాల ప్రకారం బ్రిటన్‌లో 1969 లో కాఫీ వినియోగం లోగడకంటె హెచ్చుగా తలసరిన మూడున్నర పౌండ్లు (1 6 కె.జి.లు)కు చేరిందని విదితమవుతున్నది.

కాగా, టీసేవ తలసరి వాడకం గత 18 సంవత్సరాలలో లేనంతగా అతితక్కువ స్థాయికి. ఎనిమిదిన్నర పౌండ్లు (3.86 కె. జి. లు) కు దిగజారింది.

జిల్లా అభివృద్ధి మండలుల రద్దు

పరిషత్ స్థాయిసంఘాలకు వాటి బాధ్యతలు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16—

జిల్లా అభివృద్ధి మండలులను రద్దుచేసి, వాటి బాధ్యతలను జిల్లా పరిషత్ స్థాయి సంఘాలను పునర్వ్యవస్థీకరించిన తరువాత వాటికి అప్పగించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అలా పునర్వ్యవస్థీకరించిన కమిటీలను అభివృద్ధి స్థాయిసంఘాలని పిలుస్తారు.

శ్రీ కె. రోశయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తొట రామస్వామి ఈ విషయం ప్రకటించారు.

టీవర్గలను బదిలీచేసే అధికారాలను త్వరలో సమితి ప్రెసిడెంట్లకు ఇవ్వగలమని ఆయన శ్రీ విజయరామరాజు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పేర్కొన్నాడు.

ప్రస్తుతం బదిలీచేసే అధికారాలు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు వున్నది.

పంచాయితీ సమితి అధ్యక్షుల పోరుతంతో బి.డి.ఓ.లు బదిలీలుచేస్తున్న విషయాన్ని శ్రీ రామస్వామి అంగీకరించాడు.

పెద్దు పంచాయితీలలో టీవర్గలను మినహాయించి బదిలీలు చేస్తుందుకు ఎలుపుకు ఎత్తుచు ఆందోళనను వ్యక్తపరచాడు

19 లక్షల 46 వేల రూపాయలు అదనపు గ్రాంటు కావాలన్న వెంకటేశ్వర యూనివర్శిటీ విద్యార్థుల ప్రభుత్వం ఏర్పరిస్తున్న శ్రీ రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎ. వి. నరసింహారావు చెప్పారు.

టీవర్గ పంచేమను నిధి నుంచి ఆర్థిక సహాయం కోరుతూ రెండు పంచలపంచాయితీ ఉపాధ్యాయులు నుంచి విజ్ఞప్తులు అందినట్టు శ్రీ విజయరామరాజు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ నరసింహారావు ప్రకటించాడు.

"మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీలో వర్గాలు లేవు"

ముఖ్యమంత్రి శ్రీ శుక్లా ఉద్ఘాటన

రాయపూర్, ఫిబ్రవరి 16— మధ్యప్రదేశ్ కాంగ్రెస్ విధాన సభ పార్టీలో గోవింద్ నారాయణ్‌సింగ్ చెప్పినట్టు, నాలుగు వర్గాలు వున్నవనే విషయాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్ల నేడు నిరాకరించారు.

ఎత్తికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నాలుగు వర్గాలు నైష్పక్షిక ప్రాతినిధ్యం మంత్రివర్గంలో ఇచ్చే సమస్య లేదన్నాడు.

శ్రీ సింగ్ చెప్పినప్రకారం విధాన సభ పార్టీలోని నాలుగు వర్గాలు ప్రగతిశీల విధాయక్‌దళ్, తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు, మిశ్రా అనుచరులు, శుక్ల అనుచరులు

"ఆఫ్రికన్ దేశాల లక్ష్యం తిరిగి నిర్వచించాలి"

ఇండోనేసియా విదేశాంగమంత్రి శ్రీ అదమ్ మాలిక్ విజ్ఞప్తి

జకార్తా, ఫిబ్రవరి 16— ఆఫ్రికా ఖండంలో ఇటీవలి కాలంలో ఏర్పడిన పరిస్థితి సమావేశం జరగడానికి ముందే ఒక లక్ష్యాన్ని తిరిగి నిర్వచించాలని ఇండోనేసియా విదేశాంగ శాఖ మంత్రి శ్రీ అదమ్ మాలిక్ కోరారు.

నిన్న ఇక్కడ ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ, లక్ష్యం అనేది మహనీయమైనదే, లక్ష్యం అంటే నిర్వచనాన్ని సమీక్షించాలని వారు అన్నారు చెప్పాడు.

కృతజ్ఞత

మా చిత్రం "మాతృదేవత" నూరు రోజులు పూర్తి చేసుకుని మద్రాసు, ఉడ్‌లాండ్స్‌లో జరిగిన సంవత్సరోత్సవ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పెట్టారు. శుభాకాంక్షలు అందజేసిన మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు మరియు వ్యాపకులకు అందచేసే కృతజ్ఞత.

ఇట్లు,
పూర్ణా బ్రదర్స్,
పూర్ణా పిక్చర్స్ ప్రైవేటు లి.,

మద్రాసు,
15-2-70.



1970 ఫిబ్రవరి 17 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ శు॥ ద్వాదశి
ద్వాదశి: తె॥ [illegible] ఆరుద్ర: ఉ॥ 10-49
వర్జ్యం: రా॥ [illegible]-19 నుండి 2-07 వరకు
* * *
1970 ఫిబ్రవరి 18 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ శు॥ త్రయోదశి
త్రయోదశి: పూర్తి పునర్వసు: ప॥ 1-50
వర్జ్యం: రా॥ 10-52 నుండి 12-40 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బీహారులో మంత్రివర్గం

బీహారులో నేటితో అనిశ్చిత పరిస్థితి తొలగిపోతున్నది. మంత్రివర్గ నిర్మాణానికి గవర్నరు శ్రీ కనుంగో అధికార కాంగ్రెసు పార్టీ నాయకుడైన శ్రీ దరోగాప్రసాద్‌రాయ్‌ని ఆహ్వానించారు.

రాష్ట్రపతిపాలన ఈ నెల 27 తో ముగియవలసి వున్నది. దీన్ని మరొక ఆరు నెలలపాటు పొడిగించాలని శ్రీ కనుంగో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసుచేసి వారంరోజులైనా కాలేదు. ఇంతలో ఆయన తన మనసు మార్చుకోవడం, రాష్ట్రపతి పాలనకు స్వస్తిచెప్పడానికి తగు సమయం వచ్చిందని భావించి ఆ మేరకు తిరిగి కేంద్రానికి సిఫారసు చేయడం జరిగింది. మొదటి సిఫారసు చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారిపోయినట్టు ఆయనకు తోచివుండవచ్చు.

బీహారులో కొంతకాలంగా మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలను అన్నిపార్టీలు చేస్తూనే వున్నాయి. కాని, వాటిలో ఏదీ కూడా సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పరచగలదని గవర్నరుకు నమ్మకం చిక్కలేదు. ఇటివరలో తాను నాలుగు పార్టీలు త్వరపడి మంత్రివర్గ నిర్మాణానికి అనుమతించి పొరపాటు చేశానని. మరొకసారి అట్టి పొరపాటు చేయబోనని ఆయన స్వయంగా చెప్పారు. ఈ కారణంవల్లనే రాష్ట్రపతి పాలన పొడిగించాలని సిఫారసుచేశారు.

ఇప్పుడు ఆయన తన పూర్వ నిర్ణయాన్ని మార్చుకుని శ్రీ దరోగాప్రసాద్‌రాయ్‌ని మంత్రివర్గ నిర్మాణానికి అనుమతించారు. బహుశా నేటి సాయంత్రమే శ్రీ రాయ్ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయవచ్చునని ఇప్పుడే వచ్చిన వార్త తెలుపుతున్నది.

రాష్ట్రపతి పాలన అంతంకావడం ఒక విధంగా సంతోషించదగిందే. కాని, ఇప్పుడు ఏర్పడబోతున్న మంత్రివర్గం సుస్థిరంగా వుండగలదా అన్నదే సంశయాస్పదం.

శ్రీ రాయ్ తనను రైట్ కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులతోసహా మొత్తం 173 మంది సమర్థిస్తున్నారని గవర్నరుకు తెలియజేశారు. అసెంబ్లీలో ప్రస్తుత సభ్యుల సంఖ్య 315. అందుచేత 173 మంది శ్రీ రాయ్‌ని సమర్థిస్తున్నమాట నిజమైతే ఆయనకు మెజారిటీ వున్నట్టే లెక్క.

కాని, ఇదే సమయంలో సంయుక్త విధాయక్‌దళ్ నాయకులు గవర్నరును కలుసుకుని తమకు 175 మంది సభ్యుల సంఖ్యాబలం కలదని తెలియజేశారు. ఈ సంఖ్యలో ప్రతిపక్ష కాంగ్రెసు, ఎస్.ఎస్.పి., జనసంఘ్, స్వతంత్ర వంటి పార్టీల సభ్యులున్నారు.

ఒకరిద్దరు సభ్యుల తేడాతో రెండువర్గాలు సమాన సంఖ్యా బలాన్నే. సమానమైన మెజారిటీనే గవర్నరుకు చూపించడం జరిగింది. అయినప్పుడు గవర్నరు శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ మాటను విశ్వసించడం ఎలా జరిగింది? ఈ సందేహం సహజంగానే రాక తప్పదు.

సంయుక్త విధాయక్‌దళ్‌లోని ఎస్.ఎస్.పి. అంతర్గత విభేదాలతో విన్నాణిప్రాయాలు వెల్లడిస్తున్నమాట నిజమే. కొందరు కాంగ్రెసును సమర్థించగా, మరికొందరు పాత కాంగ్రెసును సమర్థిస్తున్నారు. కనుక సంయుక్త విధాయక్‌దళ్ తనకు కలదని చెప్పుకుంటున్న ఎస్.ఎస్.పి. సమర్థన పూర్తిగా దానికి లేకపోవచ్చు. కాని, అదే కారణంగా ఎస్.ఎస్.పి. పూర్తి సమర్థన శ్రీ దరోగా రాయ్‌కి కూడా వుండదు కదా? అయినప్పుడు శ్రీ రాయ్ సుస్థిర మంత్రివర్గాన్ని నిర్మించగలరని గవర్నరు ఏ విధంగా నిర్ధారణకు వచ్చారు?

ఏమైనా, గవర్నరుకు విచక్షణాధికారాలున్నాయి. ఫలానా పార్టీ సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయగలదని ఆయనకు నమ్మకం కలిగితే, ఆ ప్రకారంగా ఆయన ఆ పార్టీ నాయకుని ఆహ్వానించవచ్చు. అందుచేత శ్రీ కనుంగో నిర్ణయాన్ని ప్రశ్నించడానికి వీలు లేదు.

అయితే, ఇదే సమయంలో మరొక మాట చెప్పకతప్పదు. 1967 జనరల్ ఎన్నికల తర్వాత బీహారులో మంత్రివర్గాలు కప్పల తక్కెడ వ్యవహారంగా తయారైనాయి. శాసనసభ్యులు చీటికి మాటికి తమ పార్టీలను, నిర్ణయాలను మార్చుకోవడంతో ఏ మంత్రివర్గం సుస్థిరంగా నిలబడలేకపోతున్నది. "నిన్ను సమర్థిస్తే నాకేమిస్తావు?" అన్న వ్యాపారధోరణిలో శాసనసభ్యులు ప్రవర్తిస్తున్నారు.

ఈ పరిస్థితిలో శ్రీ దరోగా రాయ్ మంత్రివర్గమైనా ఎన్నాళ్ళు నిలుస్తుంది? మంత్రి పదవు లిచ్చినందుకు కొందరు ఆయనను సమర్థిస్తే, ఇవ్వనందుకు కొందరు తమ సమర్థనను ఉపసంహరించుకోవచ్చు. రాజకీయ పరిస్థితి ఇంత అనిశ్చితంగా, అస్తవ్యస్తంగా వుండగా మంత్రివర్గ నిర్మాణానికి శ్రీ దరోగా రాయ్‌ని ఆహ్వానించడంలో గవర్నరు శ్రీ కనుంగో మరొకసారి పొరపాటు చేసిందీ లేనిదీ మరికొంతకాలం వేచి చూస్తేగాని తెలియదు.

"స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి"

తెనాలి సభలో శ్రీ బాజ్‌పాయ్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 16—దేశంలోను, విదేశాల నుంచివచ్చే ప్రమాదాల నుంచి కష్టించి సముపార్జించుకొన్న స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించుకొనవలసిన అవశ్యకత మన అఖిల భారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ బాజ్‌పాయ్ నేడు వక్కాణించారు.

ఆయన నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, అమెరికా పన్లలోచేసే ఆహారం, రష్యామంచి దిగుమతి చేసుకొన్న అయుధాలు లేకుండా వుండడం కష్టమైన పక్షం ఇండియా దిగజారిపోయిందని ఉపన్యసించారు.

విదేశాలుచేసే సహాయాలు, సహకారాలు పరకాలను జనసంఘం వ్యతిరేకిస్తున్నదని ఆ పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు.

అహారమైన నష్టాలతో హాస్యాస్పదమైన రీతిలో నిర్వహింపబడుతున్నందు వల్ల ప్రభుత్వరంగం వినియోగమవుతుందని ఆయన అన్నారు.

మనకు రాజకీయంగా స్వాతంత్ర్యం లభించిందిగాని ఆర్థికంగా ఇంకా పారతంత్ర్యంలోనే వున్నామని శ్రీ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.

ఇతోధికంగా పనులు చూపించడానికి ప్రణాళికలో గ్రామికవర్గం ప్రధానంగావుండాలని ఆయన అన్నారు.

రాజకీయాలను అవకాశవాదపు అడల స్థాయికి ప్రధాన మంత్రి దిగజార్చారని శ్రీ బాజ్‌పాయ్ విమర్శించారు.

మునిగిపోయిన పాత పార్టీలకు పోట్లాడుకొనేకన్న రెండు కాంగ్రెసు పక్షాలు చిహ్నాన్ని, జెండాను మార్చుకొనడం మంచిదని శ్రీ బాజ్‌పాయ్ సూచించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ గృహ నిర్మాణ నిబంధనలు

ప్రముఖులకు సడలింపుపై శాసనసభలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16— లోకసభ మాజీ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ నిబంధనల నుంచి మినహాయింపు సమస్యను నేడు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఇద్రి విఠల్‌పిట్టి శాసనసభలో లేవనెత్తారు.

మున్సిపల్ పాలనశాఖ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, భవన నిబంధనల నుంచి రాయితీలు నిచ్చిన 87 వ్యక్తుల పేర్లను సభ ఎదుట వుంచారు. ఈ జాబితాలో శ్రీ సంజీవరెడ్డి, నీలి నటుడు శ్రీ ఎన్. టి. రామారావు పేర్లు కూడా వున్నాయి.

భవనాల నిబంధనలు అమలులోకి రాక మునుపు, 1968 జూన్‌లో కొన్ని కేసులకు సంబంధించి ఈరాయితీల విస్తరణం జరిగిందని, నిబంధనలు అమలులోకి వచ్చిన తరువాత కూడా అర్హతగల, కఠినమైన కేసులపట్ల సడలింపు జరిగిందని, అయితే మామి ఆక్రమణ విషయంలో ఎట్టి రాయితీని ఇవ్వలేదని మంత్రి వివరించారు.

ఈ రాయితీ తమ గృహాలముందు పది అడుగుల స్థలాన్ని స్వంతదారులు వదలి వేయాలన్న నిబంధనకు సంబంధించినట్టిది. కమిటీని నియమించి, ఆ కమిటీ సిఫారసు ఆధారంగా చర్య తీసుకోవాలని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి వ్యతిరేకం

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు తమ పార్టీ వ్యతిరేకమని శ్రీ బాజ్‌పాయ్ మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే, తెలంగాణా, విదర్భ సమస్యల పరిశీలనకు కమిషన్‌ను నియమించాలని తాము సూచిస్తూనున్నారు. ఈ కోర్కెలకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యేనని, దేశంలో ఆర్థిక అసమానతలు వున్నాయని. వాటిని తొలగించడానికి ప్రయత్నించాలని ఆయన చెప్పారు. ఆర్థిక వెనుకబాటుతనాన్ని తొలగించడానికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు పరిష్కార మార్గం కాదన్నారు. పార్లమెంటులోను, శాసనసభలోను ప్రతిపక్షంలో కూర్చోడానికి తెలంగాణా లెజిస్లేటర్లు నిర్ణయించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

భారతీయకరణ సమస్య

భారతీయకరణ సమస్యను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ విషయంలో ప్రజలను, ప్రత్యేకించి మైనారిటీ వర్గాలను తప్పుత్రోవ పట్టించడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు. పార్టీ, మత ప్రసక్తి లేకుండా భారతీయులందరు దేశం పట్ల విధేయులుగా వుండాలని. ప్రతి జాతీయ విధేయతను అనుసరించి వుండారికాని, మహమ్మదీయులు హిందువులు కావడంకాదని, భారతీయకరణ అంటే అర్థంఇదేనని ఆయన వివరించారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు తమ కిష్టమేనని శ్రీ బాజ్‌పాయ్ మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఒకే పార్టీ పరిపాలన కొనసాగించుకుం[illegible]

పాత కాంగ్రెసు పట్ల జనసంఘం వైఖరి

నిర్నిబంధంగా సమర్థించడం జరగబోదని విజయవాడలో శ్రీ బాజ్‌పాయ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 16—

"జనసంఘం తమ పార్టీని ఎలాగైనా సమర్థిస్తుందని పాత కాంగ్రెసు నాయకులు భావిస్తే అది పొరపాటు కాగలదు. సమాన ప్రాతిపదికపై పాత కాంగ్రెసు మాతో సంప్రదించడానికి సిద్ధపడకపోతే మా విధానాన్ని పునరాలోచించుకొనవలసి వస్తుం" దని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ నేడు ఇక్కడ హెచ్చరించారు.

"మేము ప్రధానని వ్యతిరేకింపాము. అధికారంలో వుండడానికి అమే మతతత్వవాదులతోను, కమ్యూనిస్టులతోను చేతులు కలిపాము. అమే ఏట్లు మా ప్రతికూల వైఖరి కొనసాగగలదు. అయితే, ప్రస్తుత పరిస్థితులకు తగినట్టుగా వ్యవహరించడంలో పాత కాంగ్రెస్ నాయకులు విఫలమైతే, జాతీయ ప్రజాస్వామ్య పార్టీల, వ్యక్తుల ఐక్య సంఘటనను రూపొందించడంలో విఫలమైతే జనసంఘం ఏకాకిగానైనా తన విధానాలను కొనసాగిస్తుంది. ఉభయ కాంగ్రెస్ పక్షాలు సమానంగానే వ్యవహరిస్తుంది" అని అన్నారు.

జనసంఘంలో పొత్తుకు తాము సిద్ధంగా లేమని పాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రకటన చేసినట్టు తమ దృష్టికి తీసుకురాబడిందని అన్నారు.

జనసంఘం తనంతతాను పాత కాంగ్రెసును సమర్థించడానికి నిర్ణయించుకొంటే, అ స్వేచ్ఛ ఆ పార్టీకి వున్నట్టుకూడా ఆయన పేర్కొన్నారని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీమతి తారకేశ్వరినిన్హాకూడా ఇట్టి అభిప్రాయాలనే వ్యక్తపరచారు.

"వాస్తవ పరిస్థితిని తెలియజేయ సంకల్పించాను. రాష్ట్రపతి ఎన్నిక సమయంలో కాంగ్రెసు అభ్యర్థిని సమర్థించవలసినదిగా శ్రీ నిజలింగప్ప జనసంఘాన్ని కోరాడు. నిజలింగప్ప నన్ను కలుసుకొని శ్రీ సంజీవరెడ్డిని సమర్థించవలసిందిగా కోరినప్పుడు, శ్రీమతి ఇందిరా గాంధిని ప్రధాని పదవి నుంచి తొలగించే విషయం కాని, అందుకు సంబంధించిన ఇతర విషయాలు కాని మేము చర్చించలేదు.

అయితే, శ్రీ సంజీవరెడ్డిని సమర్థించవలసినదిగా శ్రీ నిజలింగప్ప నన్ను కోరాడు. తిరిగి బీహారులో కూడా శ్రీ నిజలింగప్పకు సన్నిహిత సహచరుడు శ్రీ హరిహరసింగ్ మంత్రివర్గం ఏర్పాటు విషయంలో జనసంఘం సమర్థనను కోరాడు.

యు. పి. లో కూడా పాత కాంగ్రెసు తమను సమర్థించవలసిందిగా జనసంఘాన్ని కోరడం జరిగింది.

జనసంఘం మతతత్వపార్టీ అని చేస్తున్న ఆరోపణ గురించి ప్రశ్నించగా, మతతత్వం అన్న దానికి దేశంలో చాలా అపార్థం కల్పించారని, తమ పార్టీ మతతత్వపార్టీ కాదని, కుల, మత భేదాలు లేకుండా అందరిని తమ పార్టీలో చేర్చుకుంటామని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు. మైనారిటీ మతస్తుల హక్కులకు రక్షణ వుండాలని తమ పార్టీ కోరుతుందని, అయితే, తాము మైనారిటీలనే తత్వం అభివృద్ధికావడానికి తమ పార్టీ వ్యతిరేకమని కూడా ఆయన చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వధోరణి మతతత్వంతో కూడివున్నదని, రబాన్ మహాసభలో పాల్గొనాలని ప్రభుత్వం ఎందుకు కోరిందని ఆయన ప్రశ్నించారు.

మహమ్మదీయులకు సమాన హక్కులు యివ్వకూడదని తమ పార్టీ ఎన్నడు చెప్పలేదని, అయితే మత ప్రాతిపదికపై ప్రత్యేకంగా అనుకూలం చూపించడానికి తాము వ్యతిరేకమని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు.

పోలీసులలో చేర్చుకునేటప్పుడు మహమ్మదీయులకు ప్రాధాన్యత యివ్వాలని కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ ప్రత్యేక సూచనలు వంపించినట్టు తెలుస్తున్నదని, ఇది మత తత్వంకాక ఏమిటి? అని జనసంఘం నాయకుడు ప్రశ్నించారు. మత ప్రాతిపదికపై కాక, యోగ్యతను బట్టి ఎక్కువ మంది మహమ్మదీయులను చేర్చుకొనడానికి తమకు అభ్యంతరం లేదని కూడా చెప్పారు. వివక్షతకాని, పక్షపాతంకాని వుండకూడదన్నారు.

ఆర్థిక విధానం

పార్టీ ఆర్థిక విధానం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, తమ పార్టీ పార్లమెంటరీ తీర్మానంలో ఈ విషయం గురించి పూర్తిగా వివరించడం జరిగిందని, ఆర్థికాభివృద్ధి రేటు పెరగాలని, దోపిడీలేని, ఆహారం, వస్త్రం, ఇల్లు, విద్య, వైద్యం అందరికీ సమకూడేనూతన సామాజిక వ్యవస్థను తమ పార్టీ కోరుకుంటుందని ఆయన చెప్పారు.

విదేశీ సహాయానికి తమ పార్టీ వ్యతిరేకమని, కాని, ప్రవంత ఇండర్ల ప్రాతిపదికపై విదేశీఋణాలు సంపాదించడానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, మన ఆర్థిక విధానానికి ఎక్కువ హానికరంగాలేనిన విదేశీసహకారానికి కూడా తాము వ్యతిరేకమని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు.

"జాతీయకరణ విధానానికి వ్యతిరేకం కాదు"

జాతీయకరణ విధానానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, అయితే, జాతీయకరణకు తలకడేముందు, అజాతీయం చేయదలచుకున్న సంస్థల గురించి పూర్తిగా అధ్యయనం చేయాలని ఆయన చెప్పారు. ఇందుకు ఒక కమిటీ నియమించి, ఆ కమిటీ సిఫారసు ఆధారంగా చర్య తీసుకోవాలని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి వ్యతిరేకం

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు తమ పార్టీ వ్యతిరేకమని శ్రీ బాజ్‌పాయ్ మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే, తెలంగాణా, విదర్భ సమస్యల పరిశీలనకు కమిషన్‌ను నియమించాలని తాము సూచిస్తూనున్నారు. ఈ కోర్కెలకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యేనని, దేశంలో ఆర్థిక అసమానతలు వున్నాయని. వాటిని తొలగించడానికి ప్రయత్నించాలని ఆయన చెప్పారు. ఆర్థిక వెనుకబాటుతనాన్ని తొలగించడానికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు పరిష్కార మార్గం కాదన్నారు. పార్లమెంటులోను, శాసనసభలోను ప్రతిపక్షంలో కూర్చోడానికి తెలంగాణా లెజిస్లేటర్లు నిర్ణయించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

భారతీయకరణ సమస్య

భారతీయకరణ సమస్యను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ విషయంలో ప్రజలను, ప్రత్యేకించి మైనారిటీ వర్గాలను తప్పుత్రోవ పట్టించడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు. పార్టీ, మత ప్రసక్తి లేకుండా భారతీయులందరు దేశం పట్ల విధేయులుగా వుండాలని. ప్రతి జాతీయ విధేయతను అనుసరించి వుండారికాని, మహమ్మదీయులు హిందువులు కావడంకాదని, భారతీయకరణ అంటే అర్థంఇదేనని ఆయన వివరించారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు తమ కిష్టమేనని శ్రీ బాజ్‌పాయ్ మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఒకే పార్టీ పరిపాలన కొనసాగించుకుం[illegible]

"రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉండాలి?"

నిర్ణయించే బాధ్యత ఆ రాష్ట్ర అసెంబ్లీదేనని కేంద్ర హోంమంత్రి వై.బి. చవాన్ స్పష్టీకరణ

రాయ్‌పూర్, ఫిబ్రవరి 16—

ఒక రాష్ట్రంలో ఫలానా ప్రభుత్వం అధికారంలో వుండాలా, అక్కరలేదా అనేది ప్రధానంగా ఆ రాష్ట్ర శాసనసభకు సంబంధించిన విషయమని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాజకీయ కారణాలతోనే పశ్చిమబెంగాల్‌లో శాంతి, భద్రతల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోవడం లేదని ఆయన సరియైనదేనని కూడా ఆయన చెప్పారు.

ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల సమస్య రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిందని చెప్పి, అంతకంటే వ్యాఖ్యానించడానికి శ్రీ చవాన్ నిరాకరించారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాల విషయంలో రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరంలేదని, సాఫీగా పని జరగడానికి ప్రస్తుతం ఉన్న నిబంధనలు సరిపోతాయని శ్రీ చవాన్ చెప్పారు.

తనకు, ప్రధాన మంత్రికి మధ్యనిబేధాలు ఉన్నాయని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ చవాన్ ఖండించారు.

వివిధ రాష్ట్రాలలో నక్సలైట్స్ కార్యక్రమాలను అణచడానికి చర్యలు తీసుకున్నప్పటికి, దేశంలో నక్సలైట్స్ ప్రమాదం ఇంకా వుందని శ్రీ చవాన్ మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

విజయవాడ, ఫిబ్రవరి 16— పాలిటెక్నిక్ విద్యార్థుల రాష్ట్రసదస్సు [illegible] నెల 19వ తేదీన విజయవాడలోని పాలిటెక్నిక్ కళాశాలవద్ద జరుగుతుంది. ప్రతినిధులు సకాలంలో ఆ సమావేశానికి హాజరు కావలసిందని విజయవాడ పాలిటెక్నిక్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రామమూర్తి కోరుతున్నారు.

పట్టాదార్ల ప్యాస్ బుక్కుల ముద్రణ

ప్రభుత్వాధికారి అక్రమంగా వ్యవహరించినట్టు అసెంబ్లీలో శ్రీ కోటయ్య ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 — పట్టాదార్లకు ప్యాసు బుక్కుల ముద్రణ విషయంలో ప్రభుత్వ ముద్రణాలయంలోని ఒక డిప్యూటీ డైరెక్టర్ అక్రమంగా ప్రవర్తించినట్టు నేడు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ఆరోపించారు.

ఒక్కొక్క ప్యాస్ బుక్కుకు అయిదు పైసలే చెల్లించవలని ప్రభుత్వం నిర్ణయించగా ఈ అధికారి కృష్ణాజిల్లాలోని ఒక ప్రయివేటు ప్రెస్సు యజమానికి 37 పైసలు చొప్పున చెల్లించడం జరిగిందని, ఇందువల్ల ప్రభుత్వానికి లక్ష రూపాయలు నష్టం వచ్చిందని, దానిపై సమగ్రమైన దర్యాప్తు జరగాలని ఆయన కోరారు.

ఇందుకు సంబంధించిన రికార్డు తెప్పించి దర్యాప్తు జరపగలమని రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి హామీ నిచ్చారు.

యని ఆయన చెప్పారు. కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై ఐక్యసంఘటన ఏర్పడాలని, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కలిగి, రాజ్యాంగం కింద పని చేసే పార్టీల ఐక్య సంఘటన కేంద్రంలో ఏర్పడితే అయ ప్రదంగా పనిచేస్తుందన్నారు. పంజాబ్, ఒరిస్సాలలో ప్రభుత్వాలు సక్రమంగా పనిచేస్తున్నాయని ఆయన ఉదాహరణగా చెప్పారు. ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం లేని, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలనే మార్క్సిస్టులవల్లనే పశ్చిమ బెంగాల్‌లో శాంతి, భద్రతలు లేకుండా పోయాయన్నారు.

భాషా సమస్య

భాషా సమస్యపై త్వరపడి నిర్ణయానికి రావడం తనకు యిష్టం లేదని శ్రీ బాజ్‌పాయ్ మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తాము ఐక్యభారతదేశాన్నికోరుకుంటామని, అయితే, ఇందుకోసం సాయుధ సంఘర్షణ కావాలని తమ పార్టీ కోరదని. పాకిస్తానీలే స్నేహ, శాంతులతో ఉండాలని కోరుకుంటూ పని కూడా జనసంఘం నాయకుడు మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆర్.ఎస్.ఎస్.కు, జనసంఘంకు సంబంధం లేదని, రెండు స్వతంత్ర సంస్థలని, అయితే, కొంతమంది రెండు సంస్థలలోను పనిచేస్తూ ఉండవచ్చునని శ్రీ బాజ్‌పాయ్ ఇంకొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సమావేశానికి క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. జి. కె. ఋషికేశ్ అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పొట్లూరి వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

జిల్లా పరిషత్తులలో లెజిస్లేటర్ల సభ్యత్వం

కోల్పోకుండా పంచాయతీ రాజ్ చట్టం సవరణకు మంత్రి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 — వరుసగా మూడు సమావేశాలకు హాజరు కాకపోయినా లెజిస్లేటర్లు తమ అర్హతను కోల్పోకుండా వుండేందుకువీలుగా పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాలనే అభ్యర్థనను పరిశీలించవలసిందిగా స్పీకర్ శ్రీ టి. వి. సుబ్బారెడ్డి పంచాయతీరాజ్‌శాఖ మంత్రిని నేడు ఆదేశించారు.

లెజిస్లేటర్ సమావేశాలు జరిగేటప్పుడు జిల్లా పరిషత్తు సమావేశాలు జరపరాదని సూచిస్తామని ఎలుపొట్లు ప్రభుత్వం హామీ యిచ్చినప్పటికి, వాటిని అగౌరవపరుస్తున్నారని పెక్కుమంది సభ్యులు ఫిర్యాదు చేయగా స్పీకర్ పై విధంగా సలహాయిచ్చారు.

తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ జి. రాజారామ్ ప్రసంగిస్తూ, తాను సభ్యుడుగావున్న నిజామాబాద్ జిల్లాపరిషత్తు సమావేశం నేడు జరుగుతున్నదని, ఈ సమావేశానికి హాజరుకాని పక్షంలో తన అర్హత కోల్పోవడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీమతి ఈశ్వరీబాయి కూడా ఇదే విధమైన ఫిర్యాదుచేశారు.

దీనిపై స్పీకర్ మాట్లాడుతూ, సభలో పలుమార్లు ఈ ఫిర్యాదు వచ్చింది. లెజిస్లేటర్లకు అనుపుగా వుండేవిధంగా చట్టాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని తాను కోరుతున్నానని చెప్పారు.

లెజిస్లేటర్లకు కలుగుతున్న ఇబ్బందిని నివారించడానికి, తగు విధంగా చట్టాన్ని సవరించడానికి మంత్రి అంగీకరించారు.

బిర్లా సంస్థలలో స్థానికులపట్ల వివక్షత

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 — రాష్ట్రంలో ఉత్తర భారతంనుంచి వచ్చి పరిశ్రమలు నెలకొల్పినవారు, స్థానికులైన కార్మికులకు, బయటనుంచి తీసుకొనివచ్చినవారికి మధ్య వివక్షత చూపుతున్నట్టు అసెంబ్లీలో పలువురు సభ్యులు నేడు ఫిర్యాదు చేశారు.

బిర్లా యూనియన్యంకింద వున్న పరిశ్రమలలో వేతనాలకు సంబంధించిన ప్రశ్నపై ప్రతిపక్ష సభ్యులు పలువురు ఈ ఫిర్యాదు చేశారు.

ప్రశ్నకు కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి సమాధానం చెబుతూ ఇటువంటి ఫిర్యాదులు కార్మిక సంఘాలు గాని వ్యక్తులు గాని తన వద్ద చేయలేదని, ఫిర్యాదులు [illegible] పరిశీలించగలనని చెప్పారు.

నిర్‌పూర్ పేపర్ మిల్లులోను, ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లులోను ఇట్టి వివక్షత చూపబడినట్టు కొందరు సభ్యులు తెలిపారు. ఈ విషయం పరిశీలించవలసిందిగా మంత్రికి స్పీకర్ సలహా ఇచ్చారు.

శ్రీ మురార్జి దేశాయ్‌కి నల్లజెండాల ప్రదర్శన

హైదరాబాద్ సంఘటనను ఖండిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 — నినపి సాయంత్రం కొందరు ప్రదర్శకులు శ్రీ మురార్జి దేశాయ్ వంటి జాతీయ నాయకుని అవమానపరచినందుకు తాను చాలా విచారిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

అయితే, ఇప్పటి భారతదేశ రాజకీయాలలో అలాంటివి జరుగుతాయని కూడా ఆయన అన్నారు.

ఎవరికైనా నల్ల జెండాల ప్రదర్శన అనే దాన్ని తాను ఖండిస్తానని కూడా ఆయన అన్నారు.

ఈ ప్రదర్శన కమ్యూనిస్టుల ఆధ్వర్యాన గల హైదరాబాద్ యువజన సమాఖ్య, హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ల ఆధ్వర్యాన జరిగింది.

ఈప్రదర్శన విషయాన్ని నేడు అసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రస్తావించారు. శ్రీ దేశాయ్ ఉపన్యసించిన సభల వద్ద పోలీసులు సరైన ఏర్పాట్లు చేయలేదని ఆయన ఫిర్యాదు చేశారు. ఏ రాజకీయ పార్టీ సభలుజరపుకున్నా, వాటికి పోలీసు రక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇటీవల హోమ్ మంత్రి ఇచ్చిన హామీకి ఇది విరుద్ధమని ఆయన విమర్శించారు.

ఈ వార్తను తా

నరసరావుపేట మునిసిపాలిటీ
షార్టు టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరింపబడిన పనికి 20-2-70 తేదీ సాయంత్రము 3 గంటలకు సీలువేసిన కవరుల్లో నరసరావుపేట మునిసిపల్ ఆఫీసులో ఈ దిగువ సంతకము చేసిన వారిచే స్వీకరింపబడును.

పని యొక్క వివరము : ఏనుకొండ రోడ్డు లెవెల్ క్రాసింగు నుంచి కోటప్పకొండ రోడ్డు మునిసిపల్ హద్దువరకు- సోరింగు చేసి, మెటలు రోడ్డు వేయుటకు—

ఎస్టిమేటు మొత్తము రు. 42,000/- టెండరు డిపాజిట్టు రు. 1050/-

షరా : అంగీకరింపబడిన టెండరు ది. 21-2-1970 నుండి పని ప్రారంభించి 4-3-1970 తారీఖు లోపల పని పూర్తిచేయవలయును. లేనియెడల టెండరు క్యాన్సిలు చేసి, డిపాజిట్టు స్వాధీనము చేసుకొనబడును.

(సం.) ఇ. రామచంద్రన్,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు.

ది. 2-2-70.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

నెం. 4/69-70

దిగువ పనులు చేయుటకు విడివిడిగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 25-2-1970 తేదీ మధ్యాహ్నం గం॥ 3.00 ల వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు సాయంత్రం గం. 4.00 లకు హాజరైన టెండరుదార్ల లేదా వారి ప్రతినిధుల సమక్షములో టెండర్లు తెరువబడును.

క్ర.నెం.	పనియొక్క పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్	పూర్తిచేయు కాలము
		రు.	రు.	
1.	ఆలేరు వద్ద కంట్రోలు రూము	16,000/-	80/-	2 నెలలు
2.	గడ్డివల్లి వద్ద కంట్రోలు రూము	16,000/-	80/-	2 నెలలు
3.	మిర్యాలగూడ వద్ద కంట్రోలు రూము	16,000/-	80/-	2 నెలలు
4.	కొండమల్లేపల్లి వద్ద కంట్రోలు రూము	16,000/-	80/-	2 నెలలు

1. స్పెసిఫికేషన్లకు రు. 5-20 చెల్లించి దిగువ సంతకముదారుని ఆఫీసు నుండి 16-2-1970 నుంచి 20-2-1970 వరకు ఆఫీసువని గంటలలో పొందవచ్చును.
2. ఎర్నెస్టుమనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్టుగా డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంట్ (Expr) ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, నల్గొండవారి పేర వంపాలి. కవరుపై పనిపేరు వ్రాయాలి. ఆ విధంగానే కవర్లు తెరువబడవు.
3. పనిచేయనిచో ఎర్నెస్టుమనీ డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు.

(వి. వామనరావు.)
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎలక్ట్రిసిటీ కన్‌స్ట్రక్షన్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు నల్గొండ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ కర్నూలు డివిజన్
వేలం నోటీసు

కర్నూలు డివిజన్ (ఆంధ్ర)లో 1970-71 సంవత్సరమునకు కలప వంట చెరకు మరియు రేల చెక్క కూపులు కౌలు అమ్మకము ఈ క్రింద కనపరచిన తేదీలలో నిర్ణీత స్థలములలో జిల్లా అటవీ శాఖాధికారిచే వేలము చేయబడును.

1. రుద్రవరము రేంజికో యుండె కలప వంట చెరకు కూపులు 1970-71 సంవత్సరమునకు — 25-2-70 ఉదయము 11 గంటల నుంచి — జిల్లా అటవీ శాఖాధికారి ఆఫీసు, నంద్యాల
2. డోను, కర్నూలు మరియు ఆదోని రేంజిలలో యుండె వంట చెరకు మరియు రేలచెక్క కూపులు 1970-71 సంవత్సరమునకు గాను — 2-3-1970 ఉదయము 11 గంటల నుంచి — జిల్లా అటవీ శాఖాధికారి ఆఫీసు, నెం. బి/ఇ-9, బి క్యాంపు కర్నూలు

వేలములో పాల్గొనదలచు వారు నిర్ణీత ఫారములోవున్న సాలెన్సు సరి ఫికెట్‌తో వచ్చి పాల్గొనవచ్చును. ఇతర వివరములు [illegible] వేలంలో జిల్లా అటవీ శాఖాధికారిని సంప్రదింపవచ్చును.

(సం) ఎం. వెంకటరెడ్డి,
జిల్లా అటవీ శాఖాధికారి,
కర్నూలు.

పంచాయతీ సమితి, ఒంగోలు
చిన్న టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనిన పనులకు గుంటూరు జిల్లా పరిషత్తులో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేయబడిన టెండర్లను ఒంగోలు పంచాయతీ సమితి కార్యాలయమునందు ది. 25-2-70 సాయంత్రం 3-30 గంటలవరకు స్వీకరింపబడి అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు ఒంగోలు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు వారిచేగాని, వారిచే అనుమతి పొందిన వారిచేగాని హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును.

క్ర. నెం.	పనిపేరు	ఎస్టిమేటు విలువ	టెండరు ఫారం ఖరీదు టాక్స్‌తో సహా	ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలం	కంట్రాక్టు వర్గము
1	2	3	4	5	6	7
1.	టంగుటూరు వెంకటాయపాలెం రోడ్డు	రు. 6000	5-00+0-15	రు. 300/-	3 నెలలు	K2
2.	గ్రాండు ట్రంక్ రోడ్డు నుండి మల్లవరప్పాడు (తయా) తూర్పు నాయుడుపాలెం మరమ్మతు	7500	5-00+0-15	375/-	డిటో	K2
3.	కరవదిశోపులు డొంక రోడ్డు మరమ్మతు	6000	5-00+0-15	300/-	డిటో	K2
4.	యరజర్ల కొనిపేడు రోడ్డు మరమ్మతు	7000	5-00+0-15	350/-	డిటో	K2
5.	కొండేపి వల్లూరు డొంక రోడ్డు మరమ్మతు	2500	5-00+0-15	125/-	డిటో	K2
6.	మోటుమాల బకింగ్‌హాం రోడ్డు మరమ్మతు	2500	5-00+0-15	125/-	డిటో	K2

పైన ఉదహరించిన టెండరు పత్రముల ఖరీదు రు. 5-15 లు ఒంగోలు పంచాయతీ సమితి ఆఫీసులోగాని లేక సేట్ బ్యాంకులో ఒంగోలు పంచాయతీ సమితి పంపునకు జమకట్టిగాని సదరు చలానా పంచాయతీ సమితి కార్యాలయము పనిచేయు సమయములో దాఖలుచేసి టెండరుపత్రములను పొందవచ్చును. ధరావతు మొత్తము ఒంగోలు సబ్‌రిజిస్ట్రీలో ఒంగోలు సమితి నిధులకు చెల్లించి సదరు చలానాను టెండరుకు జతపరచవలెను. డిపాజిట్ పైకం తాలూకు చలానా జతపరచబడియెడల టెండర్లు నిరాకరింపబడును.

తదితర వివరములను ఒంగోలు సమితి కార్యాలయపు నుండి కార్యాలయము వేళకాలములో తెలిసికొనవచ్చును.

టెండరు పత్రములు 25-2-70 మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఇవ్వబడును.

ధీమా కోటేశ్వరరావు,
బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు.

ఒంగోలు. 13-2-70.

గుంటూరులో భారతీయ వాణిజ్య మండలి వారు ఏర్పాటు చేసిన స్వాగత సమావేశంలో శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రసంగిస్తున్న దృశ్యం

"దేశ విభజన విషయం ముందుగా గాంధీజీకి చెప్పలేదు"
డాక్టర్ సుశీలా నయ్యర్ వివరణ

ఇందోర్, ఫిబ్రవరి 16—గాంధీజీకి చెప్పకుండానే స్వర్గీయ పటేల్, నెహ్రూలు భారతదేశ విభజనకు అంగీకరించారని ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీ ప్రముఖ నాయకురాలు డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న తెలియచేశారు.

నౌఖాలి పర్యటన సందర్భంలో ఆచార్య కృపలాని కూడా తనకు ఆ విషయం చెప్పలేదని గాంధీజీ అన్నారని శ్రీమతి నయ్యర్ చెప్పారు.

ప్రస్తుత పాలకులలో, గాంధేయవాదులు ఎవ్వరూ లేరని, ప్రజలు ప్రభుత్వము గాంధీజీ సిద్ధాంతాలకు దూరంకావడం వలననే, దేశం యీ కష్టనష్టాలను ఎదుర్కొంటున్నదని ఆమె వక్కాణించారు.

పాకిస్తాన్‌లోని స్వాత్ సంస్థానంలో పోలీసులు అయిదుగు వ్యక్తులను కాల్చివేసిన ఫలితంగా అక్కడ పై నికాకాసనం విధించబడినట్టు రావల్పిండి వార్త.

"నాన్ హిందీ ప్రాంతాలలో హిందీని బలవంతంగా ప్రవేశపెట్టడం జరగదు"
—శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 16—

హిందీపట్ల అభిలాష లేని నాన్ హిందీ ప్రాంతాలలో ఆ భాషను బలవంతంగా ప్రవేశపెట్టడం జరగదని అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

ఇక్కడ వేలాది ప్రజలు హాజరైన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భాష ఐక్యతా సాధనంగా ఉపయోగపడాలి కాని ప్రజలను విడదీసేదిగా వుండరాదని ఆయన అన్నారు.

ప్రజలకు ఇష్టం లేనంతకాలం హిందీ ప్రవేశపెట్టబోరని ఆయన వివరించారు.

భాషా సమస్యపై ఇటీవల శ్రీ కామరాజ్ అనుసరిస్తున్న విధానాన్ని గురించి ప్రస్తావించి, ఆయన ఎంతగా దిగజారిపోతున్నారో ఇది రుజువు చేస్తున్నదని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. భాషా సమస్యను అధరం చేసుకొని ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడానికి శ్రీ కామరాజ్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

నాన్-హిందీ ప్రాంతాల ప్రజలు కోరినంత కాలం ఇంగ్లీషు దేశంలో వాడుకలో వుంటుందని ఆయన స్పష్టంచేశారు.

ఒకసారి హిందీని జాతీయ భాష చేసినప్పుడు నాన్ హిందీ ప్రాంతాల ప్రజలు కూడా దాని అభివృద్ధికి ప్రయత్నించేట్టు చేయడం హిందీ ప్రాంతం ప్రజల బాధ్యత అని శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు.

ప్రజాస్వామ్య సోషలిజం సాధనకు అభ్యుదయ శక్తులను ఆమలుజరపడానికి శ్రీమతి గాంధి నాయకత్వాన కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. అభ్యుదయ శక్తులను నిర్వహణలో [illegible] పాత్ర ఎంతైనా వున్నదని ఆయన అన్నారు.

రాజకీయంగా సిద్ధాంత ప్రాతిపదికపై పార్టీలు రెండు లేదా మూడు ప్రధాన పక్షాలుగా ఏర్పడే పద్ధతి ప్రారంభమైనదని. ఇది త్వరలో పూర్తి అయి సిద్ధాంత ప్రాతిపదికపై పార్టీలు ఏర్పడతాయని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్య సోషలిజం లక్ష్యానికి అంకితమై పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి నిరోధకులను అది ఎదుర్కొనగలదని ఆయన వివరించారు.

వియత్నాంనుంచి అమెరికా సేనల ఉపసంహరణ
అనుకున్న గడువుకు ముందుగానే పూర్తి అవచ్చునని రక్షణమంత్రి లయార్డ్ వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 16—

యుద్ధ బాధ్యతలను వియత్నాం ప్రజలకు అప్పగించే పని చురుకుగా సాగుతున్నందున, అక్కడ నుంచి అమెరికా సేనల ఉపసంహరణ ఇంకా ఎక్కువగా జరగవచ్చునని వాషింగ్టన్ రక్షణశాఖ మంత్రి శ్రీ మెల్విన్ ఆర్. లయార్డ్ పేర్కొన్నారు.

వియత్నాం యుద్ధ రంగంలో మూడు రోజుల తనిఖీ కార్యక్రమం పూర్తిచేసుకొని నేడిక్కడకు తిరిగివచ్చిన శ్రీ లయార్డ్, అమెరికా సేనల ఉపసంహరణ కార్యక్రమం అనుకున్నదానికంటే చాల త్వరితంగా జరుగుతున్నదని అన్నారు. అయితే, నిక్సన్ ప్రకటించిన ఉపసంహరణ కార్యక్రమం తేదీలలో మార్పురానున్నదా అన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు.

ఏప్రిల్ 15 వ తేదీ నాటికి 1,15,000 కంటె ఎక్కువగా సైనికులను స్వదేశం రప్పించనున్నారా అన్న ప్రశ్నకు కూడా సరిగా సమాధానం చెప్పలేదు.

కొన్ని కొన్నిసార్లు ఓటమి ఎదురైనప్పటికి, మొత్తంమీద దక్షిణ వియత్నాం ప్రజలు తమ ప్రాంతం సమస్యలను తామే పరిష్కరించుకొనగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దక్షిణ వియత్నాం సైన్యం గత ఆరు నెలలకాలంలో తామ పాల్గొన్న ప్రతి యుద్ధంలోను విజయం సాధించిందని లయార్డ్ వెంట వియత్నాం యుద్ధరంగంలో పర్యటించి తిరిగి వచ్చిన అమెరికా సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ ఎరల్ జి. వీలర్ అన్నారు.

సింహళంలో త్వరలో జరగనున్న జనరల్ ఎన్నికలలో తమ పార్టీ అధ్యక్షస్థానాలకు పోటీచేయగలదని సింహళ డి. ఎమ్. కె. ప్రకటించింది.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

నా మరదలును లేటు తొట్టెంపూడి శీతారామయ్యగారి భార్య తులసమ్మ మతి స్థిమితము లేక నాయింటివద్ద నుండి 13-2-70వ తేదీ రాత్రి చెప్పకుండా వెళ్ళిపోయినది. ఆమె వయస్సు సుమారు 50 (ఏబది సంవత్సరములు) ఎరుపురంగు, సరిపడఎత్తు, బక్కపలచన. ఉల్బణము వ్యాధికలదు. కాబట్టి ఆమె ఆచూకీ తెలిసి మాకు అప్పగించినచో తగిన బహుమతి ఇవ్వబడును.

పడుచూరి పిచ్చయ్య నివాసి
15-2-70 చిట్టూర్పు(పోస్టు) దివిలాలూకా.

"దేశంలో వెంటనే ఎన్నికలు జరిపాలి"
పాకిస్తాన్ ప్రభుత్వానికి ముజిబుర్ రెహమాన్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను తిరిగి ఏర్పరచాలని అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ కోరినట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

తూర్పు పాకిస్తాన్‌లోని ఒక పట్టణంలో బహిరంగసభలో ప్రసంగిస్తూ, దేశం మొత్తానికి, జిల్లా కౌన్సిల్‌కు, మున్సిపల్ పట్టణ కమిటీలకు స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలని శ్రీ రెహమాన్ కోరినట్టు ఆ రేడియో ప్రకటించింది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంద్వారా సమాజంలో మార్పు
యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ వివరణ

హరిహర్, ఫిబ్రవరి 16—పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా కూడా వర్తమాన సామాజిక వ్యవస్థలో మౌలికమైన, తీవ్రమైన మార్పులను సాధించగలమని ఋజువు చేయవలసిన ప్రధానమైన బాధ్యత ప్రస్తుతం అధికార కాంగ్రెసు ఎదుట వున్నదని యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కమిటీ కార్యకర్తల శిక్షణా శిబిరం రెండవ రోజున నిన్న ఆయన ప్రసంగిస్తూ, ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడం వల్లనే దేశంలో ప్రజారాజ్యం నెలకొనగలదని అతివాద కమ్యూనిస్టులు భావిందారని, కాగా, దేశాన్ని కమ్యూనిజం వైపు నడిపిస్తున్నారనే ఆరోపణలు అధికార కాంగ్రెస్‌పై గలవని, అందుచేత ప్రజాతీష్టాల సాధనకు సమాజంలో కొన్ని మార్పులు తీసుకొనినాసిదే కమ్యూనిస్టులను, హింసను త్రోసిరాజనే అవకాశం లేదని వివరించాడు.

మార్చి ఏడవ తేదీన సంపూర్ణ సూర్యగ్రహణం
అమెరికా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతారట

న్యూయార్క్, ఫిబ్రవరి 16— మార్చి ఏడవ తేదీ శనివారంనాడు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. చంద్రుడు సూర్యుని ముఖాన్ని కప్పివేయడంతో భూమి మీద 160 కిలోమీటర్ల నీడ పరచుకుంటుంది.

ఈ నీడ పసిఫిక్‌లో కొంత భాగాన్ని, మెక్సికో నగరాన్ని, అమెరికా తూర్పు పొరిమేరలను కొంతసేపు చీకటిమయం చేసి అట్లాంటిక్ సముద్రంలో అంతమవుతుంది.

ఈ సమయంలో జెట్ విమానాలద్వారా సూర్యగ్రహణాన్ని పరిశీలిస్తారు. ఉపగ్రహం ద్వారా పరిశీలన జరుపుతారు. రాకెట్లు ప్రేల్చి ఫలితాలు చూస్తారు.

ఆకాశం మేఘావృతం కాకుండా వుంటే మెక్సికో, అమెరికా, కెనడాలోని లక్షలాది ప్రజలు సంపూర్ణ సూర్యగ్రహణాన్ని సందర్శింపగలుగుతారు.

"రొడీషియా రాజ్యాంగం రద్దుచేయాలి"
బ్రిటన్‌కు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంఘం విజ్ఞప్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 16 — "1969 సంవత్సరపు రొడీషియా రాజ్యాంగాన్ని" రద్దుచేయవలసిందని, ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సంస్థ నిన్న బ్రిటన్‌ను కోరింది.

ఆ రాజ్యాంగం అక్రమమైనదని, వినాశకరమైనదని, జాతివివక్షతతో కూడినదని ఆ సంస్థ వర్ణించింది.

భారతదేశంతోసహా ఆరుదేశాల నిపుణుల బృందం మానవహక్కులపై ఐక్యరాజ్య సమితి కమిషన్‌కు వసంతకాలం సమావేశంలో సమర్పించే నివేదికలో ఈ విజ్ఞప్తి చేశారు.

దక్షిణ ఆఫ్రికాలో మానవ హక్కులకు భంగంకలుగుతున్నదని ఆ నివేదికలో ఆరోపించారు. ఆ బృందం విచారించిన సాక్షులుచెప్పిన విషయాన్నిబట్టి, "ఆఫ్రికాలోని పోర్చుగీసు వలసలలో అత్యంత అమానుషమైన పద్ధతిలో బలవంతంగా పనిచేయించే విధానం కొనసాగుతున్నదని ఆ నివేదికలో తెలియచేశారు.

నైజీరియా ఆఫ్రికాలోని ఆఫ్రికన్లను, దక్షిణాఫ్రికాలోను, నామిబియాలోను, పార్శ్వాభిక ప్రాంతాలలో తక్కువ వేతనాలకు పనిచేసే కార్మికులుగా ఉపయోగిస్తున్నారని ఆ నివేదికలో ఆరోపించారు.

ఆ నిపుణుల బృందంలో సెనెగల్, యుగోస్లావియా, ఆస్ట్రియా, పెరూ, టాంజానియా దేశాలకు చెందిన ప్రతినిధు లున్నారు.

శ్రీ ఓడ్‌బుల్‌తో శ్రీ ఉథాంట్ చర్చలు
పశ్చిమ ఆసియాలో కాల్పుల విరమణ పునరుద్ధరణవిషయమై

న్యూయార్క్, ఫిబ్రవరి16 ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య కాల్పుల విరమణ పునరుద్ధరణకు ప్రయత్నం చేయడానికి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పశ్చిమ ఆసియాలో ఐక్యరాజ్యసమితి శాంతి బృందం నాయకుడు శ్రీ ఓడ్‌బుల్‌ను నిన్న కలుసుకున్నారు.

కయిరో సమీపంలో మెటల్స్ ఫ్యాక్టరీపై ఇజ్రాయెల్ విమానాలు దాడులుచేసిన తరువాత ఉథాంట్ గత వారంలో శ్రీ బుల్‌ను న్యూయార్క్‌కు పిలిపించారు.

ఐక్యరాజ్యసమితిలోని ఉథాంట్ కార్యాలయంలో ఉభయుల మధ్య జరిగిన చర్చల వివరాలు ఏమీ తెలియరాలేదు. రెండవసారి నేడు కూడా చర్చలు జరుగుతా యనుకుంటున్నాడు.

పత్రికలపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 16— దేశంలోని పెద్ద వార్తా పత్రికలు వాస్తవాలను వక్రీకరించి తమ స్వప్రయోజనాల కోసం కూడు మాడు చేస్తున్నాయని అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్ నిన్న అన్నారు.

పత్రికా రంగయితలు తమ భావాలను వ్యక్తీకరించడానికి వారికి స్వేచ్ఛ వున్నప్పటికి, ఆ పత్రికలలో వ్యక్తీకరించబడిన భావాలు వారివి కాక, కొందరు స్వార్థపర వర్గాలవి కావడం జరుగుతున్నదని "మాని క్కొడి" అనే తమిళ దినపత్రికకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన ఈ వ్యాఖ్యచేశారు.

ఈజిప్టు పారిశ్రామిక కేంద్రాలపై దాడులు
—ఇజ్రాయెల్ కు నాసర్ హెచ్చరిక

కయిరో, ఫిబ్రవరి 16—

ఈజిప్షియన్ పారిశ్రామిక సంస్థలపై ఉద్దేశపూర్వకంగా ఇజ్రాయెల్ దాడి చేస్తున్నట్టు ధృవపడితే ఇజ్రాయెల్‌లోని పారిశ్రామిక లక్ష్యాలపై ఈజిప్టు బాంబుల దాడి చేయవచ్చునని ప్రెసిడెంట్ నాసర్ ఒక ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రిక విలేకరికి యిచ్చిన ఆ ఇంటర్వ్యూను అల్ అహ్రం పత్రిక, పత్రిమానియా వార్తా సంస్థ నిన్న ఇక్కడ ప్రకటించాయి.

ఇజ్రాయెల్ విమాన దాడులను ఎదుర్కొనడంలో తోడ్పడడానికి సోవియట్ మిగ్-23 ఫైటర్ విమానాలను, సాంకేతిక సహాయాన్ని సంపాదించడానికి తాను ప్రయత్నిస్తున్నట్టు కూడా ఆయన ఆ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

విమాన యుద్ధం ప్రారంభించినట్టయితే సోవియెట్ యూనియన్ [illegible] విమాన సహాయాన్నికాని, ఇతర దేశాల విమాన సహాయాన్నికాని అంగీకరిస్తారా? అని అడిగిన ప్రశ్నకు, "అది చాలా సున్నితమైన ప్రశ్న. దానిని గురించి ఆలోచించవలసి వుంది. విమానదాడులు పారిశ్రామిక కేంద్రాలకు విస్తరిస్తే అవి ఈజిప్టు పారిశ్రామిక కేంద్రాలే కాదు. ఇజ్రాయెల్ పారిశ్రామిక కేంద్రాలకుకూడా అవి విస్తరిస్తాయి

"మొన్న ఏమి జరిగిందో పరిశీలిస్తున్నాం ఇంకా ఒక నిర్ణయానికి రావలసి వుంది." అని నాసర్ చెప్పాడు.

కయిరో శివార్లలోని మెటల్స్ ఫాక్టరీపై ఇజ్రాయెల్ విమానాలు గత గురువారంనాడు దాడిచేయడంవల్ల డెబ్బయిమంది కార్మికులు చనిపోవడం, వందమంది గాయపడడం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

తంతి-తపాలా శాఖ
జనరల్ మేనేజరు ప్రాజెక్ట్సు

విజయవాడ— తెనాలి— గుంటూరు మైక్రోవేవ్ ప్రాజెక్టులో దిగువ పనులు విడివిడిగా చేయుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుతున్నవి. (1) తెనాలి వద్ద ఆర్.సి.సి. పొండేషన్ మరియు స్టీలు టవరు నిర్మాణము. (2) తెనాలి వద్ద టిపిటర్ స్టేషన్ నిర్మాణము అయిటము నెం. 1 మరియు 2 లకు ఎస్టిమేటు విలువ వరుసగా రు. 36,000/. రు. 76,000/ లు. ఎర్నెస్టు మనీ వరుసగా రు. 900/- రు. 1,900/—టెండరు ఫారము డాక్యుమెంట్లు మరి ఇతర వివరములకు సెట్టు ఒకటికి రు. 1/— నగదుగా గాని లేదా ఎం. ఓ. ద్వారాగాని చెల్లించి డివిజనల్ ఇంజనీరు. టెలిగ్రాఫ్. మైక్రోవేవ్ ప్రాజెక్టు, 3-6-106 హిమాయత్ నగర్, హైద్రాబాద్-29 వారి నుండి పొందవచ్చు. పైన తెలియపర్చిన ఎర్నెస్టుమనీ, టెండరు ఎంక్వయిరీ దాఖలు చేసి ఏ పోస్టాఫీసులోనైనా నగదుగా చెల్లించవచ్చును. లేదా అక్కౌంట్స్ ఆఫీసరు, మైక్రోవేవ్ ప్రాజెక్టు 3-6-106. హిమాయత్ నగర్, హైద్రాబాద్-29. వారి పేర బ్యాంకు డ్రాఫ్టు తీసుకొని వంపాలి. పోస్టాఫీసు రశీదు, బ్యాంకు డ్రాఫ్టులు టెండరులో జతపరచవలయును. టెండర్లు 5-3-70 తేదీ మధ్యాహ్నం గం. 3.00 లకు చేరునట్లు డైరెక్టరు ఆఫ్ టెలిగ్రాఫ్స్‌కు పంపాలి. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం. 3.30 లకు డైరెక్టరు ఆఫ్ టెలిగ్రాఫ్స్ వారిచే గాని వారిచే నియమితులైన వారిచే గాని తెరువబడును.

davp 710 (747)/69.

వేలం నోటీసు

ప్రభుత్వ డైరీఫారము విశాఖపట్నం-10లో మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు ఫలసాయము 1970-71 సంవత్సరంలో పొందు హక్కు- ఈ పారము ఆఫీసు వద్ద 22-2-70 ఆదివారము మధ్యాహ్నము 3 గంటకు బహిరంగముగా వేలం వేయబడును.

వేలం షరతులు, ఇతర వివరములు గవర్నమెంటు డైరీ ఫారము ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం) కె. కోటయ్య,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు డైరీ ఫారము,
విశాఖపట్నం—10.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ
వేలం నోటీసు

1970 సంవత్సరానికు భద్రాచలం సౌత్ డివిజన్‌లోని తునికి (టీడీ) ఆకుల యూనిట్లు భద్రాచలం సౌత్ డివిజన్ జిల్లా ఫారెస్టు ఆఫీసరు భద్రాచలం వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 24-2-70 తేదీ మధ్యాహ్నం గం. 2.00 లకు జిల్లా ఫారెస్టు ఆఫీసు భద్రాచలం నార్త్ డివిజన్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. కాన కావలసినవారు వేలం షరతులు వగైరాలకు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు భద్రాచలం సౌత్ డివిజన్, భద్రాచలం వారికి వ్రాసిగాని లేక స్వయంగా గాని తెలుసుకొనవచ్చును.

(సం) కె. జేమ్సుపాల్,
ది. 31-1-70 జిల్లా అటవీ శాఖాధికారి,
భద్రాచలం సౌత్ డివిజన్, భద్రాచలం.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి
అర్చక పరీక్షల బోర్డు
తిరుపతి

1970వ సంవత్సరము ఏప్రియల్ 28, 29, 30 తేదీలలో ప్రవేశ (అర్చక)వర (ఆచార్య), ప్రవర (మహాచార్య) అర్చక పరీక్షలు వైఖానస, పాంచరాత్ర, శైవ, స్మార్త ఆగమములలో, కాళహస్తి, తెనాలి, సింహాచలము, వేములవాడ, యాదగిరిగుట్ట, నగరముల (సెంటరులు)లో జరుపబడును.

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కావలసిన అర్చకులు పరీక్షలకు కావలసిన అప్లికేషన్ ఫారములు, ప్రాస్పెక్టస్‌కు ఈ దిగువచిరునామాకు వ్రాసి, 35 పైసల స్టాంపు అతికించిన 4½" × 9" కవరును క్రింద కనపరచిన చిరునామాకు పంపించిన అప్లికేషన్ ఫారము ప్రాస్పెక్టస్ ఒక్కొక్కటిమాత్రము పంపించబడును.

అప్లికేషన్ ఫారములు తిరిగి మా ఆఫీసునకు 10—3—70 తేదీలోపల చేరవలెను. 10-3-70 తర్వాత వారము రోజులు అనగా 17—3—70 తేదీ లోపుగా లేటు ఫీజు రు. 2.00 తో తీసికొనబడును. తర్వాత వచ్చిన అప్లికేషన్లు [illegible] పరిగణింపబడవు. రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపుతూ, అప్లికేషన్ ఫారమునకు పరీక్షలకు రుసుము చెల్లించిన మనియార్డరు రశీదును జతపరచి పంపవలెను.

పైన కనపరచిన విధముగా పంపిన అప్లికేషన్ ఫారములు మాత్రము అంగీకరించబడును.

చిరునామా :
ఆఫీసు ఆఫ్ ది చైర్మన్
బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు
పర్ కండక్టింగ్ అర్చక ఎగ్జామినేషన్స్
2 ఎక్స్‌టెన్షన్ టి. టి. డి. సత్రము—1. తిరుపతి.

చైర్మన్,
బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సు.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రిక్రూట్‌మెంట్

దిగువ తెలియపర్చిన షెడ్యూలులో నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో ఎయిర్‌మెన్‌గా అర్హతగల అభ్యర్థుల సెలక్షను కొరకు రిక్రూట్‌మెంటు ప్రోగ్రాం జరుగును.

తేదీ	కాలము	టెస్ట్ అండ్ ఇంటర్వ్యూ చేయు ప్రదేశము
23-2-1970 16-3-1970	0800 0800	ఎయిర్‌పోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు (బొన్‌వల్లివద్ద) సికింద్రాబాద్.
4-3-1970	0900	ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, అదిలాబాద్.

అర్హత :

(ఎ) ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందినవారై వుండాలి.

(బి) ఎన్‌రోల్‌మెంటు తేదీనాటికి వయస్సు 16 మరియు 20 సం॥ మధ్య వుండాలి. 1-8-1950 తేదీకి ముందుజన్మించిన అభ్యర్థులు అనర్హులు.

(సి) మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైనది కనీస విద్యార్హత అయి వుండాలి. ఇంగ్లీషు, లెక్కలలోను మంచి జ్ఞానము టెస్టులు సక్రమంగా చేయుటకు ఉపయోగపడును.

శరీరధార్ఢ్యత : (ఎ) ఎత్తు : 152.40 సెం.మీ. (5'). (బి) బరువు: 47.67 కి (105 పౌ); ఛాతీ: 76.20 సెం. మీ. (30"). గాలిపీల్చినపుడు 81.20 సెం. మీ. (32"). మాట్లాడుట, వినగల్గుట, శరీర పరిస్థితి సక్రమంగా వుండాలి.

జీతముఱీఅలవెన్సు

శిక్షణా కాలములో	శిక్షణ తరువాత
ఉచిత ఆహారం, వసతి, దుస్తులు వగైరాలతో గ్రూపులనను

"కేంద్ర ప్రభుత్వాన్ని తొలగించాలి"

అందుకు ప్రజాస్వామిక పార్టీలు సంఘటితం కావాలని బొంబాయి సభలో శ్రీ మసానీ సూచన

బొంబాయి, ఫిబ్రవరి 15—

వైఫల్యాలతో నిండిన ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని తొలగించడానికి కనీస-కార్యక్రమంపై ప్రజాస్వామిక పార్టీలన్నీ సంఘటితం కావాలని, ప్రజలకు నిష్కళంకమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. మసానీ నేడు సూచించారు.

స్వతంత్ర పార్టీ బొంబాయి శాఖ ప్రత్యేక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

దేశంలో రాజకీయ పరిస్థితి గురించి మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రభుత్వం పైనారటీగా వున్నదని, ప్రధానమంత్రి తన ఎదవిని నిలుపుకొనేందుకు కమ్యూనిస్టులపై ఆధారపడి వున్నదని, ఈ పోరణి దేశభద్రతకు తీవ్రనిముప్పు తెచ్చిపెడుతున్నదని, అటువంటి పద్ధతును పొందుతున్నందుకు, పెద్ద ముప్పును తెచ్చిపెట్టగల అవకాశం వున్నందువల్ల అమె జవాబుదారీ కాగలదని శ్రీ మసానీ అన్నారు.

ఎట్టిమ బెంగాల్ ముఖ్యమంత్రి (శ్రీ అజయ్ ముఖర్జీ తన ప్రభుత్వం అనాగరక ప్రభుత్వం" అని సమంజసంగానే అభివర్ణించారని, ఆ ఎరిస్థితి మితిమీరేటట్టు చేస్తే ఎట్టిమ బెంగాల్‌కూ వియత్నాం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తొలగించవలసిందని ఆయన ప్రధానిని, హోమ్ మంత్రిని కోరారు.

కేంద్రంలో ప్రభుత్వాన్ని మార్చాలని తమ పార్టీ కోరుకున్నదని. అయితే, ఈ మార్పును తేగలిగితే ఏ పార్టీ లేనందువల్ల ప్రజాస్వామిక పార్టీలన్నీ కనీస కార్యక్రమంపై మంచి ప్రభుత్వం ఏర్పాటుకోసం వ్యత్యాసాలను తొలగించుకొనాలని శ్రీ మసానీ సూచించారు.

స్వతంత్ర పార్టీ బొంబాయి శాఖ ప్రత్యేక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

దేశంలో రాజకీయ పరిస్థితి గురించి మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రభుత్వం పైనారటీగా వున్నదని, ప్రధానమంత్రి తన ఎదవిని నిలుపుకొనేందుకు కమ్యూనిస్టులపై ఆధారపడి వున్నదని, ఈ పోరణి దేశభద్రతకు తీవ్రనిముప్పు తెచ్చిపెడుతున్నదని, అటువంటి పద్ధతును పొందుతున్నందుకు, పెద్ద ముప్పును తెచ్చిపెట్టగల అవకాశం వున్నందువల్ల అమె జవాబుదారీ కాగలదని శ్రీ మసానీ అన్నారు.

దేశంలో రాజకీయ పరిస్థితి గురించి మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రభుత్వం పైనారటీగా వున్నదని, ప్రధానమంత్రి తన ఎదవిని నిలుపుకొనేందుకు కమ్యూనిస్టులపై ఆధారపడి వున్నదని, ఈ పోరణి దేశభద్రతకు తీవ్రనిముప్పు తెచ్చిపెడుతున్నదని, అటువంటి పద్ధతును పొందుతున్నందుకు, పెద్ద ముప్పును తెచ్చిపెట్టగల అవకాశం వున్నందువల్ల అమె జవాబుదారీ కాగలదని శ్రీ మసానీ అన్నారు.

బిహార్‌లో రాష్ట్రపతి పాలన ముగింపు

కేంద్రానికి గవర్నర్ నివేదిక

పాట్నా, ఫిబ్రవరి 15— బీహార్‌లో మధ్యంతర వర్గ నిర్మాణానికి సంబంధించిన చర్చల వివరాలను అందినంత వరకు నిన్నే ప్రకటించాము. మిగిలిన విశేషాలను ఇక్కడ ప్రచురిస్తున్నాము. ఎడిటర్.

బీహార్ గవర్నర్ (శ్రీ కనుంగో పంపిన రెండవ నివేదికను పరిశీలించడానికి రేపు కేంద్ర మంత్రివర్గం సమావేశం జరుగుతుంది.

రాష్ట్రపతి పరిపాలనను అంతమొందించబోతున్నారని బీహార్ గవర్నర్ సిఫారసు చేసినట్టు తెలియవచ్చింది.

ప్రతిపక్షం కాంగ్రెసు నాయకుల నిరసన

ప్రతిపక్షం కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్రపార్టీ సభ్యులు నేడు రాష్ట్రపతి (శ్రీ వి. గిరికి బీహార్ ఎదిస్థితిపై మెమొరాండం సమర్పించారు.

బీహార్, యు. పి. లలో "రాజ్యాంగాన్ని రక్షించండి" చేస్తున్నారని, రాష్ట్రపతి కలుగజేసుకొనాలని వారు కోరారు.

మెమొరాండంపై ప్రతిపక్షం కాంగ్రెసు కార్యదర్శి (శ్రీ పి. వెంకటసుబ్బయ్య, రాజ్యసభలో ప్రతిపక్షం కాంగ్రెసు పార్టీ నాయకులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ డి. ఎన్. పటోడియా, జనసంఘానికి చెందిన శ్రీ థాయ్ మహావీర్, శ్రీ గుప్తా, శ్రీ నారాయణ్ స్వరూప్, శ్రీ ప్రకాశ్ త్యాగి సంతకాలు చేశారు.

దగ్గరుండి పరిపాలన చేపట్టవలసిన బీహార్‌లో ఏర్పాటుచేయడానికి పూనుకున్న "ప్రయత్నాల పట్ల" వారు తమ ప్రకటించారు

గవర్నరుకు శ్రీ హరిహరసింగ్ లేఖ

అధికారపక్ష కాంగ్రెసు నాయకులు శ్రీ దరోగారాయ్ సమర్పించిన డాబితాను పరిశీలించాలని ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు సర్దార్ హరిహరసింగ్ నేడు బీహార్ గవర్నర్‌కు వ్రాసిన లేఖలో కోరారు.

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేసినదని గవర్నర్ ఆత్మనికంగా గుర్తించినట్టు కన్పిస్తున్నదని తెలిపారు.

రేపు (శ్రీ దరోగారాయ్‌చే ప్రమాణ స్వీకారం చేయించడం జరుగగలదని రాజభవనం, అధికార వర్గాలలో వుకారు వుందని అన్నారు.

ఎనిమిది నెలల క్రితం తాను 182 మంది సభ్యుల డాబితాను సమర్పించినప్పుడు గవర్నర్ దానిని పరిశీలించడానికి ఎట్టి ఆసక్తిని ప్రదర్శించలేదని అన్నారు.

తన డాబితాలోని 27 మంది శాసన సభ్యులు నమ్మదగినవారు కాదని అప్పుడు గవర్నర్ పేర్కొన్నారని. ఇప్పుడు వారిని కూడా ఎరిగణనలోకి తీసుకొనడం ఎంతవరకు సముచితమని ప్రశ్నించారు.

గవర్నర్ పాత్ర

అధికార పక్షం గవర్నర్లను స్వీయ ప్రయోజనాల సాధనకు వినియోగించుకోవడం జరుగుతున్నదని రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పాటుచేయాలని శ్రీ సి. బి. గుప్తా నిపారసు చేశారని, సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు ఈ చర్య అనుకూలంగా వుండగలదని వారు పేర్కొన్నారు.

యు. పి. గవర్నర్‌ను ప్రధాని ఢిల్లీ పిలిపించడం ఆమె వర్గానికి అనుకూలంగా వత్తిడి తీసుకురావడమని. ఈ విషయం గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రకటనలో వ్యక్తమయినదని పేర్కొన్నారు.

"ఇట్టి చర్యలకు మేము తీవ్రఅభ్యంతరం తెలియజేస్తున్నాము" అని పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఎం. జోషి కృషి వైఫల్యం

సోషలిస్టు బ్లాక్ ఏర్పాటుకు ప్రజాసోషలిస్టు పార్టీ. కమ్యూనిస్టు పార్టీలను ఒప్పించడానికి నే డిక్కడకు వచ్చిన సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎస్. ఎం. జోషి కృషి విఫలమయినది. శ్రీ దరోగారాయ్‌ని సమర్థించకుండా ప్రత్యేక బ్లాక్‌గా సోషలిస్టు శక్తులను సమీకరించాలని శ్రీ జోషి ప్రయత్నించారు.

శ్రీ ఎస్.ఎం. జోషి, శ్రీ కర్పూరీఠాకూర్, శ్రీ రామానంద తివారీలు నేడు పి ఎస్.పి. కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్, కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్.ఎ. డాంగేలతో చర్చలు జరిపారు.

బెంగాల్‌లో కేంద్రం జోక్యం

కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ వివరణ

రాయ్‌పూర్, ఫిబ్రవరి 15— పశ్చిమ బెంగాల్ వ్యవహారాలలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొనే ప్రశ్నలేదని హోం మంత్రి (శ్రీ చవాన్ నేడు స్పష్టంగా చెప్పారు.

అయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అక్కడ శాంతి భద్రతలను ఎరిరక్షించడం రాష్ట్ర శాసనసభ ధర్మమని, కేంద్ర హోం మంత్రిగా రాజ్యాంగాన్ని మాత్రమె అనుసరించడం తన కర్తవ్యమని అన్నారు.

ఎట్టిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు క్షీణించలేదని కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో నక్సలైట్ చేత దారుణ హత్య

తలతీసి వ్రేలాడదీసిన కిరాతక చర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 15—శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 13-14వ తేదీ రాత్రివేళలో నక్సలైట్స్ 75 సంవత్సరాల వృద్ధుని పొడిచి చంపినేసి, తలకోసి అతని ఇంటికి ఎదురుగా వాసానికి వ్రేలాడతీసినట్టు నే డిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

నక్సలైట్స్ అ వృద్ధుని ఇంటిపై దాడి చేసి ఎదివేల విలువగల నగలు, బట్టలు, ఇతర విలువైన వస్తువులను దోచుకుపోయారు.

ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు గ్రామమైన అందిటికాంబరంలో 20 మంది నక్సలైట్స్ తుపాకులు, కత్తులతో అతని ఇంటిపై దాడి చేసి ఈ ఘాతుక హత్య జరిపినట్టు తెలుస్తున్నది.

దాడి జరిపిన నక్సలైట్స్‌లో నలుగురు స్త్రీలు కూడా వున్నట్టు తెలుస్తున్నది.

యు. పి. లో బి. కె. డి. ప్రభుత్వానికి మద్దతు

మంత్రివర్గంలో చేరకుండా అధికార పక్షం కాంగ్రెసు తో డ్రామాటు

లక్నో, ఫిబ్రవరి 15—

ఉత్తర ప్రదేశ్‌లో భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం, ఆ మంత్రివర్గాన్ని అధికార పక్షం కాంగ్రెసు సభ్యులు వెలుపలవుండి సమర్థించడం ఉభయ పక్షాల మధ్య నిన్న కుదిరిన ఒప్పందంలో ముఖ్యమైన అంశమని నేడు తెలియవచ్చింది.

బి.కె.డి. అధికారపక్ష కాంగ్రెసు మధ్య ఒప్పందం కుదరడానికి లోద్పడిన మాజీ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు ఈ విషయం వెల్లడించారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, అధికార పక్షం కాంగ్రెసు తదుపరి దశలో మంత్రివర్గంలో చేరగలదని అన్నారు.

సంయుక్త ప్రకటన వాయిదా

నేడు జారీచేయగలరని భావించిన సంయుక్త ప్రకటనను రేపటికి వాయిదా వేశారు.

ఒప్పందం వివరాలను, కార్యక్రమాన్ని ఈ ప్రకటనలో వెల్లడించగలమని శ్రీ చరణ్ సింగ్, శ్రీ త్రిపాఠి తెలిపారు.

అయితే, అధికారపక్షం కాంగ్రెసులో చేరకుండా ఒప్పందాన్ని బి. కె. డి. లెజిస్లేచర్ పార్టీ నేడు ఆమోదించింది ఈ విషయంలో శ్రీ చరణ్‌సింగ్‌కు పార్టీ పూర్తి సహకారం పుంజలుపని హామినిస్తూ తీర్మానం చాటు.

హైదరాబాద్‌లో స్త్రీ చిత్రవధ

అవయవాలు వేర్వేరుచోట్ల దొరికిన సంఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 15— హైదరాబాద్-నికిందరాబాద్ మధ్య రైలు వంతెన సమీపంలో కాళ్ళకు కాస్త చేతులకు చేతులు వేదురుకట్టబడి వున్న స్త్రీ కళేబరం దొరికింది.

నీళ్ళ అడుగున స్త్రీ మొండెంతో బాటు అయిదు సంవత్సరాల బాలిక దేహం కూడా దొరికింది. స్త్రీ దేహం తాలూకు తలకాయ దొరకలేదు.

శరీరం ముక్కలు ముక్కలు గావించబడిన తీరు పోలీసులను తికమకలు పెడుతున్నది. శరీరశాస్త్రం తెలిసిన వ్యక్తి మాత్రమే ఆ ఎనిచేసి వుండవచ్చని అనుమానం కలిగిస్తున్నది.

బాలిక, స్త్రీ మృత దేహాలను గుర్తించడం జరుగలేదు.

రెండు మూడు రోజుల క్రితం హత్య జరిగి వుండవచ్చని పోలీసులు అనుకొంటున్నారు.

రైలు వంతెన దగ్గర ఆడుకొంటున్న పిల్లలు ఈ దేహాలను కనుగొన్నారు.

ఈ సంగతి తెలిసిన పోలీసులు కుక్కలతో అక్కడకు వచ్చేదుగాని నేరస్థుల జాడలను పోలీసు కుక్కలు కనుగొనజాలకపోయినాయి.

ఇండియా, పశ్చిమ జర్మని సంబంధాల అభివృద్ధి

ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సంయుక్త ప్రకటనలో హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—

పశ్చిమ జర్మని ఇండియాల మధ్య ఇటీవల కొలది సంవత్సరాలుగా వివిధ రంగాలలో సహకారం విస్తృతం కావడం పట్ల ఉభయదేశాల విదేశ వ్యవహారాల మంత్రులు హర్షాన్ని వెలిబుచ్చుతూ ఈ సహకారం ఇలోధిక పురోభివృద్ధికి తోడ్పడగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

యువతిపై ఐదుగురు సైనికోద్యోగుల అత్యాచారం

పూనాదద్ద మొదటి తరగతి రైలు పెట్టెలో

పూనా, ఫిబ్రవరి 15— వాస్కోడిగామా-పూనా ఎక్స్‌ప్రెస్ రైలు పెట్టెలో పర్ద అని సవుడు మొదటి తరగతి పెట్టెలో 20 సంవత్సరాల వివాహితపై అత్యాచారం జరిపట్టు చెప్పబడుతున్న ఆరోపణపై అయిదుగురు సైనికోద్యోగులను రైల్వే పోలీసులు నెడికక్కడ అరెస్టుచేశారు.

పోలీసుల సమాచారం ప్రకారం అ స్త్రీ కొల్హాపూర్‌లో రైలు ఎక్కినట్టు, అ అయిదుగురు దుండగులు మరికొంతమంది ప్రయాణీకులతో కలసి మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేసినట్టు తెలుస్తున్నది.

పూనా స్టేషన్ రాగానే ఆమె రైలుదిగి పండగజాలు వెళ్ళిన తరువాత ఆ అయిదుగురు దుండగులలో ఒకరు అమె దగ్గరకు వెళ్ళి రైలు పెట్టెలో ఎవ్వరు మరకపోయినట్టు చెప్పాడని, ఎవరూ లేని ఆ పెట్టెలోకి అమె ప్రవేశించు చెంటనే ఇద్దరు అమెను లోపలికి లాక్కొని పోయినట్టు, లోపల తలుపు, కిటికీలు బందించినట్టు తెలుస్తున్నది.

దుండగులు అమెపై 'అత్యాచారం జరిపినట్టు పోలీసులు చెప్పారు.

అత్యాచారం జరుగుతున్నట్టు అనుమానించిన ఒక పోర్టర్ రైల్వే పోలీసులు ఏర్పాటు చేసినట్టు, వారు ఇద్దరిని అక్కడి కక్కడే ఎట్టుకొన్నట్టు తెలుస్తున్నది.

మిగిలిన ఐదుగురి లీప్రంగా వెంబడించి ఎట్టుకొని అరెస్టు చేశారు.

ఇద్దరాయిలు అయిన ఈ అయిదుగురు సైనికోద్యోగులు పిన్నవయస్కులని తెలుస్తోంది. వీరందరు ఆఫీసర్లు కానివారు.

వీరందరు సెలక్షన్‌కోసం కొల్హాపూర్ వెళ్ళారు.

ఎత్తుహత్తిన పడిపున్న ఆ అధ్యుర్యాలని కాన్‌సూన్ లస్కర్‌లో చేర్చారు.

గుంటూరు, ఫిబ్రవరి 15—భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.అచ్యుతమేనన్ 17వ తేదీ సాయంత్రం సాయంత్రం అరు గంటలకు గుంటూరు గాంధి పార్కులో జరుగు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. శ్రీ ఎస్.వి. గంగాధరరావు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ మోటూరు హనుమంతరావు కూడా ప్రసంగిస్తారు.

సాధారణ ఎన్నికలు

సమస్యలనుక్రమబద్ధంగాపరిష్కరించుకొనడానికి అవసరమని హైదరాబాద్‌లోశ్రీమురార్జీసూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 15—

దేశ వ్యవహారాలను క్రమబద్ధంగా పరిశీలించి, పరిష్కరించడానికి వీలుగా పరిస్థితులను ప్రస్ఫుటీకరించే నిమిత్తం తిరిగి ఎన్నికలుజరపడానికి పార్లమెంటులో ప్రతిపక్షకాంగ్రెసు చైర్మన్ శ్రీ మురార్జీదేశాయ్ ఆనుకూల్యం చూపించారు.

అయితే అదనపు ధాలో ఎన్నికలు జరగాలని తాను కోరడం లేదని అయన విపరించారు.

శ్రీ మురార్జీ నేడు ఇక్కడకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, ఏది ఏమైనా బడ్జెట్ ఆమోదించబడవలసి వున్నందువల్ల ఎన్నికల గురించి ఆలోచించడానికి ఇది సమయం కాదని, లక్నోలోలో జరగడం మంచిదని ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు చెప్పారు.

తెలంగాణా సమస్యపై చర్చలోకి దిగడానికి ఆయన నిరాకరించారు. అయితే తన సలహా కావాలని కోరినవారికి ఇవ్వగలనని మాత్రం అన్నారు.

గోవాలో "జనవాక్య సేకరణ జరగడం అన్నది వేరేవిషయమని మాత్రం శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

ఆంధ్రలో మద్య నిషేధం రద్దు కావడం హీనమైన చర్య అని, సోషలిజానికి వ్యతిరేకమని ఆయన ఏమర్కొంటారు.

ప్రతిపక్షం రేపటం ప్రతిపక్షంగానే వుండకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో వుండాలని ఆయన కోరారు.

నేడు ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి చర్యలను,పక్షపాతాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను గట్టిగా ప్రతిఘటించడానికి తగిన్ని అధారాలు సేకరించి, అన్నివేళలో శాసనసభలలో ఎదుర్కొంటూవుండా అన్నారు.

ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా తప్పించుకొన్నారు.

ప్రతి అయిదు గంటలకు అక్కడ పరిస్థితులు హెచ్చుతున్నాయని అన్నారు.

"రేపు నేను ఢిల్లి వెళ్ళేలోగా మరొక ఉదో సంభవించవచ్చును. కాబట్టి దాని గురించినేనేమి చెప్పగలను"అని శ్రీమురార్జీ వివరించారు.

బహిరంగసభకు సర్వోదయ నాయకులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు అధ్యక్షత వహించారు.

సర్వోదయ కార్యకర్తలు ఎటువంటి త్యాగానికైనా సిద్ధపడి మద్యపాన నిషేధాన్ని ప్రతిచోట అమలుజరిపేందుకు వీలుగా సత్యాగ్రహ కార్యక్రమాలుగాని, మరేదైనా చేయడానికి సన్నద్ధులు కావాలని అన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, కార్యకర్తలతో కూడిన సభలో పాల్గొన్నారు.

ప్రతిపక్షం రేపటం ప్రతిపక్షంగానే వుండకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో వుండాలని ఆయన కోరారు.

నేడు ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి చర్యలను,పక్షపాతాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను గట్టిగా ప్రతిఘటించడానికి తగిన్ని అధారాలు సేకరించి, అన్నివేళలో శాసనసభలలో ఎదుర్కొంటూవుండా అన్నారు.

శ్రీ చరణ్ సింగ్, శ్రీ త్రిపాఠి సంయుక్త ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 16—భారతీయ క్రాంతిదళ్ నాయకులు శ్రీ చరణ్‌సింగ్, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, విశిష్టమైన, ప్రశాంతవాతావరణం, లౌకిక పురోభివృద్ధికి దోహదం చేసే ప్రజాస్వామిక కార్యక్రమాలను అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

నేటి సమావేశం శ్రీ త్రిపాఠి నివాసగృహం వద్ద జరిగిన సమావేశం అత్యాత్మకంగా చేసిన ఈ ప్రకటనపై ఇరువురి సంతకాలు వున్నాయి.

"చెడ్డ వర్తకులు, పారిశ్రామిక నేతలు, లేదా వైనాన్షియల్ ప్రయోజనాలను ద్విత్రిదుస్థాను మిస్తానని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యేకించి వ్యవసాయ ఉత్పత్తి అధికం చేయడానికి సకల చర్యలు గైకొంటారని, నిరుద్యోగ నిర్మూలన, ఆదాయాలలో అసమానతలను నివారించడానికి నిర్విరామంగా తగు చర్యలు గైకొంటారని ఈ ప్రకటనలో వివరించారు.

సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి త్వరితగతిన సకల చర్యలు గైకొనగలరని ఈ ప్రకటనలో వివరించారు.

ఉభయ దేశాల లాభకేంద్రాలు చెందిన ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలపై రెండు దేశాల ఒకే బ్రభావాల మధ్యలు చర్చలు జరిపారు.

పెక్కు సమస్యలపట్ల ఏకాభిప్రాయాలు వున్నట్టు ఈ చర్చలపట్ల ద్యోతకమవుతున్నది.

ఎక్కువగా అవగాహనను ఈ చర్చలు బాగా పెంచినట్టు వాల్టర్ షెల్, (శ్రీ చరణ్ సింగ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

చర్చల అనంతరం ఈ సంయుక్త ప్రకటన చెయవడింది.

ముందు శాంతికి ఇతర దేశాలలో సాగిస్తున్న సహకారానికి ఇండియా చేస్తున్న కృషిని ఎట్టిమజర్మని మంత్రి కొనియాడారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా ప్రభుత్వంలో జరుగుచున్న అభివృద్ధిని అయన ప్రశంసించారు.

బరోపాలో శాంతి నెలకొడటం కొరకు ప్రయత్నం చేస్తున్న ప్రయత్నాలను షెల్ వివరించారు.

రెండు జర్మనీల సంబంధాల సమస్యను పరిష్కరించడం ద్వారా జర్మనీ సమస్య ఎరిష్కారానికి తోడ్పడే ప్రయత్నాలను అదు ప్రభుత్వం ఎలా చేస్తున్నది అయన వివరించారు.

బరోపాలో ఉద్రిక్తతను సడలించడానికి బెర్లిన్‌జర్మనీ ప్రశ్నలను చూపిస్తున్న చొరవను (శ్రీ డిన్‌సింగ్ హర్షం ప్రకటించారు.

ఈ సమస్యా పరిష్కారంలో ఇమిడి వున్న ఇబ్బందులను తీరి ప్రయత్నాలను సత్వరితాలు సిద్ధింపగలన్న ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు.

యు. పి., బీహార్‌లలో ప్రభుత్వంఏర్పాటుసమస్య

ప్రధానివరం విధానాలను ఖండిస్తూ రాష్ట్రపతికి ఎం. పి. ల మెమొరాండం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—

ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీలకు చెందిన ఎనిమిదిమంది ఎమ్. పి. లు నిన్న రాష్ట్రపతి శ్రీ గిరిని కలుసుకుని ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ప్రధానిప్రస్తుం ప్రభుత్వం ఏర్పాటుకు జరుపుతున్న ప్రయత్నాలను నిరసిస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ ప్రయత్నాల సందర్భంగా గవర్నర్ పదవికి సంబంధించిన అధికారాలను దుర్వినియోగం చేయడం జరిగిందని ఈ పార్లమెంటు సభ్యులు ఆందోళన చెలిబుచ్చారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్‌ను ప్రధాని ఢిల్లికి పిలిపించడం తమ వర్గానికి అనుకూలంగా అయనపై వత్తిడి తేవడానికేనన్న అనుమానాలను రేకెత్తించింది. గవర్నరు మీరుడు చేసిన ఒక ప్రకటనలో ఈ విషయం తెలుస్తున్నదని వీరు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ చర్యల్ల వీరు తమ అభ్యంతరం తెలిపారు.

"ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ గుప్తా తన పదవి మెజారిటీ వున్నప్పటికి శ్రీ చరణ్‌సింగ్‌కు అనుకూలంగా రాజీనామా చేశారు. అయితే, అధికారం ఆశ చూపి శ్రీ సింగ్ మనస్సు మార్చినట్టు కనబడుతున్నది. న్యాయం ప్రకారం ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, ఎస్.ఎస్.పి: స్వతంత్ర పార్టీలను ఆహ్వానించవలసి వున్నది" అని అయన అన్నారు.

"ఇదే విధంగా ప్రధాని వర్గం వైఖరి త్రిప్పుకొనడానికి వీలుగా ఇప్పుడు బీహార్ గవర్నర్‌ను కూడా ఢిల్లీ రప్పిస్తున్నట్టు మాకు తెలుస్తున్నది.

"రాష్ట్ర అసెంబ్లీలో 175 మంది సభ్యుల మెజారిటీగల ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పి.ల సంయుక్త ఫ్రంట్‌కర్ నాయకులు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఎందుకు ఆహ్వానించలేదో మాకు అర్థంకావడం లేదు.

"రాజ్యాంగాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేయడం పెద్ద అత్యాచారం.ఈ విషయంలో వెంటనే జోక్యంచేయమని ఈ చర్యలను నిరోధించవలసిందిగా మేము రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తున్నాము" అని వారు మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ మెమొరాండం సమర్పించిన ఎనిమిదిమంది ఎం. పి. లు వీరు. శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ పి. వెంకటసుబ్బయ్య (వ. కాం), శ్రీ లొరనాథ్ మిశ్రా, శ్రీ డి. ఎస్. పటోడియా (స్వతంత్ర), డాక్టర్ మహావీర్, కేశవ్ లాల్ గుప్తా, నారాయణ స్వరూప్ శర్మ, దేవ్‌ప్రకాశ్ త్యాగి (జనసంఘ్).

ఉత్తరప్రదేశ్ సంఘటనలపై శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

"ప్రజాస్వామ్యంపట్ల ఏమాత్రం గౌరవం వున్న వాళ్ళయితే ఉత్తరప్రదేశ్‌లోను, ఇతర రాష్ట్రాలలోను రాజకీయ జరుగుతున్న సంఘటనలను [illegible] కొనక తప్పదు" అని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప అన్నారు.

మంత్రివర్గ నిర్మాణానికి శ్రీ చరణ్‌సింగ్ చేస్తున్న ప్రయత్నాలను గురించి వ్యాఖ్యానించబడినందిని కొంగా దేశంలో రాజకీయంగా నైతిక విలువలు నేలమట్టమైనాయని అయన అన్నారు.

యూనివర్శిటీల పరిపాలనా సంస్కరణ ప్రవర్తనా నియమావళి

రూపొందించినట్టు కమిటీ చైర్మన్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, ఫిబ్రవరి 15

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ప్రవర్తనా నియమావళి తయారైందని ఉస్మానియా యూనివర్శిటీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

కళాశాల అధ్యాపకుల ప్రవర్తనా నియమావళిని రూపొందించే కమిటీ రెండు రోజుల పాటు చర్చలు జరిపి నేడు తన సమావేశాన్ని ముగించుకొన్నది.

ఈ కమిటీకి డాక్టర్ డి. ఎస్. రెడ్డి చైర్మన్ ఈ సమావేశానికి అయన అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీల ఉపాధ్యక్షులు, రిజిస్ట్రార్లు ప్రొఫెసర్ వెంకటరావు (ఆంధ్ర),ప్రొఫెసర్ నీలకంఠన్ (శ్రీ వెంకటేశ్వర) ప్రొఫెసర్ రాజగోపాల్ (ఉస్మానియా) ఈ కమిటీలో సభ్యులు.

కమిటీ తొలుత అధ్యాపకుల ప్రవర్తనా నియమావళిని రూపొందించాలని డాక్టర్ రెడ్డి చెప్పారు.

విద్యాశాఖ డైరెక్టర్ కూడా వున్న ఒక కమిటీ అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ప్రవర్తనా నియమావళిని తయారుచేయడం ప్రారంభించాలని అయన సూచించారు.

ఈ విషయంలో ఇంతకు ముందే ఒక నిబంధనావళి వున్నదని, అస్సిస్టంట్లకు సంబంధించిన వ్యవహారాలలో ప్రభుత్వోద్యోగుల నిబంధనావళి ప్రాతిపదికపై అధ్యాపకుల నిబంధనావళి వున్నదని డాక్టర్ రెడ్డి సూచించారు.

మరొక ముందడుగు వేసి పైద్యులు, న్యాయవాదులు మున్నగువారికి వున్నట్టుగానే ప్రవర్తనా నియమావళిని అధ్యాపకులకు తయారుచేయ గోడకున్నట్టు అయన చెప్పారు.

అధ్యాపకులకు విద్యార్థులు, సహాధ్యాపకులు, ప్రజలు అధికారులపట్ల బాధ్యతలు, ధర్మాలను నిర్ధారించే నియమావళిని రూపొందించాలని డాక్టర్ రెడ్డి సూచించారు.

పెద్దయెత్తున కాపీలు జరిగిన సంఘటనల వల్ల అధ్యాపకుల ప్రతిష్ఠ ప్రజలలో దిగజారిపోయిందని, పోయిన ప్రతిష్ఠను తరువాత తాపీ నియమావళి ప్రకారం సవరుకొని పునఃప్రతిష్ఠించుకొనవలసి వున్నదని అయన అన్నారు.

అధ్యాపకులు పార్టిజెమ్‌గా చేరుకొనే ఏ ఉద్యోగమైనా యూనివర్శిటీ పనికి అటంకం కనుక, విశ్వవిద్యాలయాలు అందుకు అనుమతింపరాదని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు.

కమిటీ తరువాత సమావేశాలు హైదరాబాద్ తిరువతిలో జరుగుతాయని, తరువాత సమూల తయారవుతుందని, తరువాత అధ్యాపక సంఘాలు వ్యాఖ్యానాలు కోరి అందుబడతాయని, అయితే సిండికెట్టు సభ్యులు అందుబడరాయని డాక్టర్ డి.ఎస్. రెడ్డి పేర్కొన్నారు.

జంటనగరాల్లో విశాఖలో రేషన్ దుకాణాలు

హైదరాబాద్, ఫిబ

ముప్పై పాఠశాలలలో సోవియెట్ పాఠ్యాంశాలు

ప్రవేశపెట్టినట్టు విశాఖపట్నం సభలో వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, ఫిబ్రవరి 16—

రాష్ట్రంలోని ముప్పయి పాఠశాలలలోని ఆరవ తరగతిలో విజ్ఞాన శాస్త్రం, గణితానికి సంబంధించిన సోవియెట్ పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టినట్టు ఆంధ్ర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య తెలియజేశారు.

నిన్న సాయంత్రం ఇక్కడ పోర్టు క్లబ్ ఆడిటోరియం వద్ద జరిగిన ఇండో—సోవియట్ సాంస్కృతిక సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సదస్సును ప్రారంభిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు శత జయంత్యుత్సవాలు జరుగుతున్న గాంధీ, లెనిన్ సేవలను, త్యాగాలను ఆయన ప్రస్తుతించారు.

పంచవర్ష ప్రణాళికలను చేపట్టడంద్వారా సోవియెట్ యూనియన్ ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను ఇండియా సంతరించుకున్నదని ఆయన చెప్పారు.

సోవియెట్ యూనియన్‌లో అక్టోబరు విప్లవానికి ముందు పున్న పరిస్థితులు, ఇండియాలో 1947 ముందు వాటికి ఏ మాత్రం తేడాలేవని, కాగా అతర్వాత రష్యా శీఘ్రముగా అభివృద్ధి చెందినదని శ్రీ బుల్లయ్య వివరించారు.

విద్యారంగ డైరెక్టరుగా పున్నప్పుడు, తాను వివిధ దేశాల విద్యావ్యవస్థలను అధ్యయనం చేశానని, ప్రత్యేకించి ఎస్టోనియా, గణితానికి సంబంధించి సోవియెట్ పంథా ప్రతిదావంతంగా పున్నట్టు కనుగొన్నానని ఆంధ్ర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ అన్నారు.

ఇదే ఎద్దతిని రాష్ట్రంలోని ముప్పయి పాఠశాలలలో ఆరవ తరగతికి ప్రయోగాత్మకంగా అమలు జరుపుతున్నారని, అనంతరం మిగతా స్కూల్స్ అన్నిటికి పద్ధతిని జేస్తారని ఆయన చెప్పారు. మరొక 15 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా వ్యవస్థలో గణనాత్మకమైన విప్లవం రాగలదని ఆయన అన్నారు.

మద్రాసులోని సోవియెట్ కాన్సులేట్ సాంస్కృతిక విభాగం అధిపతి శ్రీ వై.ఎస్. ఎల్లకెవ్‌స్కీ ప్రసంగిస్తూ, లెనిన్ కార్యక్రమాలు ప్రపంచంలో సంవత్సరం కలిగించాయని, మానవ జాతికి అభ్యుదయ మార్గాన్ని చూపాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజం అభివృద్ధికి, జన సామాన్యంలోని ఆమాయకత్వాన్ని పారద్రోలడానికి లెనిన్ అవిరళమైన కృషి సల్పారని ఆయన వాక్రుచ్చారు.

పరస్పర ప్రయోజనార్థం ఇండియా, సోవియెట్ దేశాల ప్రజల మధ్య సుహృద్భావ సంబంధాలు మరింతగా పెంపొందవలసిన అవశ్యకత ఎంతైనాకలదని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉపన్యసిస్తూ, శాంతి, సహకారాలతో ఇస్కస్‌పురోభివృద్ధిగాంచాలనిఅభిభాషించారు

తొలుత రిసెప్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎం. పి. కృష్ణారావు స్వాగతం పలికారు.

ఇస్కస్ నేషనల్ చైర్మన్ శ్రీ కె. పి. ఎస్. మీనన్, తదితరు ప్రముఖులు పంపిన సందేశాలను మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ ఆళ్వారుదాస్ చదివారు.

శ్రీయుతులు డాక్టర్ బి. వి. జి. తిలక్ వి. వి. కృష్ణారావు, వేములపల్లి శ్రీకృష్ణతో కూడిన ప్రెసీడియంసదస్సు కార్యక్రమాలను నిర్వహించింది.

అనంతరం జరిగిన గోష్ఠిలో ఆంధ్ర యూనివర్శిటీ ఆర్థిక విభాగం ప్రొఫెసర్ శ్రీ సర్వేశ్వరరావు "ఇండో-సోవియెట్ సహకారం" అనే అంశంపై అర్నల్డ్ ఎకనామిక్స్, కోఆపరేషన్ శాఖ ప్రొఫెసర్ శ్రీ జి. పార్థసారథి "భారతదేశ అభివృద్ధిలో లెనినిజం తొడ్పాటు" అనే అంశంపై, రాజకీయ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు "లెనిన్, ఆయన రాజకీయ సిద్ధాంతం" అనే విషయంపై, డాక్టర్ కె. వెంకటేశ్వర్లు "లెనిన్-రాజకీయ సంస్కృతి, సోవియెట్ పాఠాలు" అనే అంశాలపై ప్రసంగించారు.

జియాలజీ శాఖ రీడర్ డాక్టర్ ఇ. టౌరేశ్వరరావు "సోవియెట్ యూనియన్‌లో శాస్త్రీయ పరిశోధన"పై, శ్రీ వై. విజయకుమార్ "లెనిన్, శ్రామికవర్గం" అనే అంశంపై, శ్రీ కంభంపాటి సత్యనారాయణ "సీనియర్" "గాంధీ, లెనిన్" అనే అంశంపై ఉపన్యసించారు.

"సోవియట్ యూనియన్‌తో మనవ్యాపార సంబంధాలు" అనే విషయంపై ఇస్కస్ జాతీయమండలి కార్యదర్శి శ్రీ కొట్రగడ్డ గంగయ్య మాట్లాడారు.

రాష్ట్ర ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

విజయవాడలో రెండు రోజులపాటు సమావేశాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 16 — మతానికి నేడు రాజపోషణ లేదని, అందుకు ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసుకొని మతాన్ని రక్షించుకొనాలని నేటి నాయంత్రం ఇక్కడ జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ సార్వజనికోత్సవాలను ప్రారంభిస్తూ. డాక్టర్ దొడ్డ ఎనేని హెహనదాసు వక్కాణించారు.

మతం మూఢనమ్మకం కాదని, విజ్ఞానశాస్త్ర సారస్వతమేనని అన్నారు. మనం మతం, మతాలను స్వీకరించనక్కరలేదని, యితర మతాలవారిని మన మతంలోకి మార్చివేయవచ్చని అన్నారు.

హిందూమతం దైవికశక్తి మాత్రమేనని, రాజ్యపాలన అధికంగా జరగాలంటే మతం అవసరమని అన్నారు. దైవశక్తి, మతం, మన సంస్కృతి పర్యల్లినప్పుడే మనగలదని ఆయన పేర్కొన్నారు.

సభాధ్యక్షునికి డాక్టర్ పి. గోకుల్‌చంద్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగించారు.

నగర సంఘ చాలక్ డాక్టర్ తుమ్మల బలరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శిక్షణ శిబిరాన్ని నిన్న యిక్కడ మున్సిపల్ స్టేడియం గ్రౌండ్సు "కేశవనగర్"లో ప్రారంభించారు.

శిబిరానికి కృష్ణా, గుంటూరు, ఎస్టిపు గోదావరి ఖమ్మం జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది స్వయం సేవకులు హాజరయ్యారు. వారు నిన్న నగర వీధులలో పాద సంచారణం చేశారు.

నిన్నా,యివాళ, సూర్యనమస్కారాలు కథలు చెప్పడంలోను, పాటలు పాడుటలోను పోటీలను నిర్వహించారు.

నిన్న ఉదయం ధ్వజారోహణ జరిగిన తదుపరి శారీరక ప్రదర్శనలు జరిగాయి.

ఎస్.ఆర్.ఆర్; సి.వి.ఆర్.

కళాశాల విద్యార్థుల శ్రద్ధాంజలి

విజయవాడ, ఫిబ్రవరి 16 — ఎస్ ఆర్. ఆర్, సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేసిన శ్రీ కె. ఏం పరణానికి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ తమ తీవ్రమైన సానుభూతాన్ని ప్రకటించారు. కీర్తిశేషులైన శ్రీ ఏడం కుటుంబానికి వారుతమ శ్రద్ధాంజలిని ఘటించారు.

గుంటూరు జిల్లా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ సతీమణి శ్రీమతి శ్యామలా వెంకటరత్నం బహుమతులు పంపుతున్న దృశ్యం

సముద్రతీర గ్రామాలలో చెరువుల పునరుద్ధరణ

త్వరితగతిన జరపగలమని తూర్పు గోదావరి కలెక్టరు హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అంబాజీపేట, ఫిబ్రవరి 16—

సముద్ర తీర పల్లెపట్టులలో మంచినీటి చెరువుల పునరుద్ధరణను త్వరితగతిన జరపగలమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ మాల కొండయ్య మొన్న హామీ ఇచ్చారు.

మమ్మిడివరం సమితికి చెందిన సముద్రతీర బెస్తగ్రామాలైన భైరవపాలెం, గోగుల్లంక, గుల్లానదీవి, బలుసుతిప్ప, మొల్లేటిమొగ, కొత్తపాలెం, పోర, పండి, ఎర్లం గ్రామాలను జిల్లా కలెక్టరు శ్రీ మాల కొండయ్య ఇటీవల సందర్శించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఆకాశం సన్యాసి అనే విట్టిబాబు, ఆర్.డి.ఓ. శ్రీ ఎన్. మదన మోహనరెడ్డి. జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ ఎం. జి. కృష్ణమూర్తి, మత్స్యపారిశ్రామిక అసిస్టెంట్ డైరక్టరు శ్రీ ఎం. గోవర్ధన్, ఇన్‌ఛార్జి బి.డి.ఓ. శ్రీ కె. వి. రెడ్డి ప్రభృతులు కలెక్టరువెంట వున్నారు.

కలెక్టరు ఆ గ్రామాలలో తుపాను సహాయకచర్యలను తనిఖీచేసి సముద్రతీర గ్రామాలలో దెబ్బతిన్న ఇండ్లను రు. 35 స్థానే రు. 70 లు వంతున అందించవలసినదిగా ఉత్తర్వులను జారీ చేశారు.

కలెక్టరు సతీమణి శ్రీమతి లక్ష్మీమాల కొండయ్య తుపాను బాధితులకు వస్త్రాలను పంచిపెట్టారు.

తుపాను బాధితులకై ఇండోనీసియా రెడ్‌క్రాస్‌వారు భారత రెడ్‌క్రాస్ ద్వారా అందచేసిన ఉన్ని దుస్తులు, మందులను శ్రీ మాల కొండయ్య పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ వంటేపాలెం నుంచి రు 40 లు వంతున తుపాను బాధితులైన వృద్ధులు, జ్వరపీడితులకు అందజేశారు.

తుపాను బాధితులకు జిల్లాకు మంజూరయిన అయిదు లక్షల విలువ చేసే దుస్తులలో లక్ష రూపాయల విలువగల దుస్తులను సముద్రతీర గ్రామాలవారికి అందజేయవలెననే అభిమతాన్ని కలెక్టరు వెలిబుచ్చారు.

మొల్లేటిమొగ వంతెనను మొల్లేటి మొగ నుంచి లైట్ హౌస్ వరకు పక్కా రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన అమలుపరచడానికి తక్షణమే చర్యలు తీసుకొనగలమని ఆయన అన్నారు.

మొల్లేటిమొగ నీళ్ళరేవు గ్రామాల జాలర్లు కలెక్టరుకు విజ్ఞాపన చేస్తూ, తమకు ఇళ్ళస్థలాలను కేటాయించవలెనని, తెరచాప కొయ్యలకు, వలల స్తంభాలకు చువుకమాను కలపను అటవీశాఖ నుంచి చౌక ధరలకు ఇప్పించవలెనని కోరారు.

బలుసుతిప్ప, పల్లంకుర్రు పక్కా రోడ్డు, పల్లంవద్ద గోదావరి కయ్యపై వంతెనను పూర్తిచేయడం ద్వారా దొంతుకుర్రు గ్రామానికి తాము వర్తకరీత్యా అనుదినం వెళ్ళే కార్యక్రమానికి సహకరించవలసిందిగా, పల్లం, బలుసుతిప్ప గ్రామాలను విద్యుదీకరణ చేయవలసినదిగా కూడా వారు విజ్ఞప్తి చేశారు.

ఒంగోలులో బ్యాంకి ఉద్యోగుల నిరసన ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఫిబ్రవరి 16—ఇక్కడి యూనియన్ బ్యాంకి ఆఫ్ ఇండియా, ఆంధ్ర బ్యాంకి, స్టేటు బ్యాంకి ఉద్యోగులు, వారి అసోసియేషన్ అదేశానుసారం మొన్న అన్ని బ్యాంకులను జాతీయం చేయవలెనని, వేతనాలను స్థిరీకరించవలెనని ఉద్యోగుల ప్రతినిధులకు యజమానులతోపాటు ప్రాతినిధ్యం కలిగించవలెనని, నిరసన ప్రదర్శనలను జరిపారు.

గుడివాడ రోటరీ క్లబ్బులో ఉపన్యాసం

గుడివాడ, ఫిబ్రవరి 16— కృష్ణాజిల్లా గుడివాడ రోటరీ క్లబ్బులో ఇటీవల "ఆంధ్రజ్యోతి" ఉపసంపాదకులు, "ఉపన్యాస కేసరి" శ్రీ తుర్లపాటి కుటుంబరావు ఉపన్యసించారు.

సభకు ప్రెసిడెంటు శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పి. శ్రీమన్నారాయణ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

శ్రీ కుటుంబరావు వార్తా సేకరణలో పున్నారు.

శ్రీకూర్మం భూములకు నీటి ఎద్దడి

నివారణకై కలెక్టరుకు రైతుల విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16— ఇటీవల శ్రీకూర్మంలో జరిగిన రైతు మహాసభను ప్రారంభిస్తూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్ రైతుల క్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలుజరుపుతున్న దన్నారు

శ్రీకూర్మం భూములకు నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంవల్ల ఎంతలు దెబ్బతినడం జరుగుతున్నదని, చెరువుల గట్లను ఎత్తు చేసి, నదీగర్భాలను లోతు చేయించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ రైతులు మహజర్లను కలెక్టరుకు అందచేశారు.

శాసనమండలి సభ్యులు శ్రీమాన్ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు స్వాగతం పలికారు.

జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ జి. శ్రీరాములు నాయుడు సభకు అధ్యక్షత వహించారు.

ఎంపాయతీ సర్పంచ్ శ్రీ టి.పి. అప్పలనాయుడు శ్రీకూర్మంలో రైతు సభను ఏర్పాటుచేయడంలో గల ఉద్దేశాన్ని వివరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకవర్గం సభ్యులుగా ఎన్నికయిన శ్రీ పి. వి. అప్పలనాయుడును సభవారు సన్మానించారు.

విజయవాడలో ట్యూబెక్టమీ క్యాంపు

15 రోజులలో 281 శస్త్ర చికిత్సలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 16— విజయవాడ మునిసిపాలిటీ నిర్వహిస్తున్న కుటుంబనియంత్రణ శిబిరంలో ఇంతవరకు 281 ట్యూబెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు.

ఆపరేషన్లు చేయించుకొన్న 23 మంది స్త్రీలకు నిన్న కేంద్రమంత్రి డాక్టర్ కె ఎల్. రావు చీరలు, స్టీలుప్లేటు, గ్లాసు, 15 రూపాయల నగదు బహూకరించారు.

డాక్టర్ కె. యల్. రావు ప్రసంగిస్తూ విజయవాడ మున్సిపాలిటీ నూతన ఎద్దతిని బహుమతులను అందచేసినందుకు అభినందించారు. స్త్రీలు కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందించారు.

సమావేశానికి చైర్మన్ డాక్టర్ గద్దె పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

శిబిర నిర్వహణాధికారి డాక్టర్ సాంబశివరావు వందన సమర్పణచేస్తూ, శిబిరంలో నేటివరకు 327 మంది మహిళలు చేరారని, అందులో 281 మందికి శస్త్ర చికిత్సలు జరిగాయని, ఇంతవరకు 168 మందిని చికిత్సానంతరం ఇళ్ళకు పంపివేయడం జరిగిందని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని ముందుగానే సాధించగలిగామని పేర్కొన్నారు.

విజయవాడ 'ఇస్కస్'

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 16—భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘ విజయవాడ శాఖ ప్రత్యేక సదస్సు మొన్న ఇక్కడి విజయా ట్యుటోరియల్ కాలేజి ఆవరణలో జరిగినది. లెనిన్ శత జయంత్యుత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ సదస్సుకు సంఘం ప్రెసిడెంటు శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటేశ్వరరావు ప్రారంభోపన్యాసమిచ్చారు. శ్రీ గజ్జల మల్లారెడ్డి మాట్లాడారు.

ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు అధ్యక్షులు శ్రీ లోకాల చిరంజీవిరావు, ప్రధాన కార్యదర్శి మహబూబ్ ఆవం సాహెబ్, కోశాధికారి శ్రీ వి. నాగేశ్వర్.

ఉపాధ్యక్షులు. సర్వశ్రీ కొట్రగడ్డ నారాయణరావు, కె. నాగేశ్వరరావు, జి. బుల్లయ్య. "కవిపాదుషా" కొమ్మూరావూరి సత్యనారాయణ, డాక్టరు డి. శేషగిరిరావు, కొడాలి దామోదరయ్య, యలమంచిలి చంద్రశేఖర్, ఉప్పలపాటి పాండురంగారావు, శ్రీమతి హేమలతా లవణం.

కార్యదర్శులు : సర్వశ్రీ కిలారు శ్రీనివాసమూర్తి, టి. ఎల్. నరసింహమూర్తి శర్మ, వలసాని రాధాకృష్ణ, అప్పుమిల్లి పూర్ణచంద్రరావు, వై. పి. కె. సత్యనారాయణ, ఆర్. జి. కె. వి. ప్రసాద్, కోనేరు రామచంద్రరావు, త్రిపురనేని శివప్రసాదరావు, శ్రీమతి కొల్లి కస్తూరి.

కార్యవర్గం సభ్యులు. సర్వశ్రీ పొన్నం వీరరాఘవయ్య, వేమూరినాగేశ్వరరావు, ఎం. గోపాలకృష్ణమూర్తి, అబ్దుల్ రహమాన్, పెద్దిబొట్ల సుబ్బరామయ్య, నిడమర్తి ఉమా రాజేశ్వరరావు, పొత్తూ పుల్లయ్య, డాక్టరు కె కె. వీరయ్య, ఎ ఎస్.ఆర్.ఎమ్.ఎ. శేషగిరిరావు, డాక్టరు జె.ఎల్. నరసింహమూర్తి, కాకరపర్తి వెంకటేశ్వర్లు, టి. జనార్దనరావు, నంబూరి జనార్దనరావు, కొల్లి నాగేశ్వరరావు, కొడాలి ఆదిశేషయ్య, సంపత్ కుమార్, జి వి ఎస్. శాస్త్రి, ఆర్. సుబ్బయ్య, నరేంద్రదేవ్, శ్రీమతి వి. శాంతమ్మ.

ప్రొద్దుటూరు ఇస్కస్ కార్యవర్గం ఎన్నిక

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16—భారత — సోవియెట్ సాంస్కృతిక సమితి, ప్రొద్దుటూరు శాఖ సభ్యులు మహాకవి శ్రీ మాన్ పట్టపర్తి నారాయణాచార్యులు అధ్యక్షతన శ్రీ తల్లం మెమోరియల్ హాలులో ఇటీవల సమావేశమై కొత్త సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు :

అధ్యక్షులు. శ్రీ జె. వేమయ్య, ఉపాధ్యక్షులు శ్రీ మండ్యాల శ్రీనివాసులు, శ్రీ జి. దత్తాత్రేయ, కార్యదర్శి శ్రీ ఆర్. సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. దస్తగిరి సాహెబ్, కోశాధికారి శ్రీ చౌడం బాలయ్య.

సభ్యులు: శ్రీయుతులు, కె. ఎస్. సుబ్బారావు, పల్లా సుబ్బారాయుడు. బాస్సేన్ బేగ్, బి. సుబ్బారెడ్డి, ఎల్. సంజీవరెడ్డి, ఎస్. లక్ష్మిరెడ్డి, జి. నారాయణరెడ్డి, బి. విశ్వనాథం, ఇ. వి. నాగిరెడ్డి, డాక్టర్ సి. వి కొండారెడ్డి, జి. తిరుపేలరెడ్డి, వై. ఈశ్వరరెడ్డి.

తెనాలిలో శ్రీ కొల్లా కాశీ విశ్వనాథం కాలధర్మం

తెనాలి, ఫిబ్రవరి 16— ఇక్కడ శ్రీ కొల్లా కాశీ విశ్వనాథం తమ 68 వ ఏట కాలధర్మం చెందారు. ఆయన ప్రసిద్ధ కాంగ్రెసు వాది. జాతీయోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. శ్రద్ధానంద హరిజన కాలనీ సంస్థాపకులలో ఒకరు.

ఆయనకు భార్య, అయిదుగురు పుత్రులు పున్నారు.

'ప్రస్తుతం ఇండ్ల పన్నులను పెంచడం సాధ్యంకాదు'

సరసరావుపేట స్పెషల్ ఆఫీసరు స్పష్టీకరణ

పురపాలక సంఘం ఏర్పడిన అర్ధశతాబ్దికి నిర్మించిన కార్యాలయభవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) సరసరావుపేట, ఫిబ్రవరి 16 —

ఇండ్ల పన్నులను ఇంకా పెంచడం సాధ్యం కాదని, ప్రస్తుతం పున్న పన్నులను సక్రమంగా వసూలు చేసుకోవడం అవసరమని గుంటూరు జిల్లా సరసరావుపేట మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరు శ్రీ ఇ. రామచంద్రన్ మొన్న ఇక్కడ స్పష్టీకరించారు.

పురపాలక సంఘం ప్రత్యేకాధికారి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమయినదని, ఆయన కృషికి పురప్రముఖులు కూడా సహకరించవలెనని, ప్రజలు పన్నులను చెల్లించడానికి తొడ్పడవలసిన గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం స్థానిక పురపాలక సంఘం ఏర్పడిన అర్ధశతాబ్ది పిదప నూతనంగా నిర్మించిన "టౌన్ కౌన్సిల్ బిల్డింగు"ను ప్రారంభోత్సవం చేస్తూ విజ్ఞప్తిచేశారు.

సభకు పురపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మల రామకోటయ్య అధ్యక్షం వహించారు.

శ్రీ వెంకటరత్నం పట్టణంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, ఆదాయం అభివృద్ధికి పన్నుల మీదనే ఆధారపడుతూ ఇతర పనులను పురపాలక సంఘం ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ, పట్టణంలో ట్రాఫిక్ నిర్వహణ అధ్వాన్నంగాపున్నదని, స్థానిక పోలీసు అధికారుల సహకారంతో ట్రాఫిక్ నిర్వహణను క్రమబద్ధంచేయవలెనని హెచ్చరించారు.

స్పెషల్ ఆఫీసరు శ్రీ రామచంద్రన్ తమ నివేదికలో పెరుగుతున్న పట్టణ జనాభాకు సరిపడిన వసతులను ఏర్పరచడంతో పురపాలక సంఘం ఆర్థిక వనరులను రూపొందించుకోవలసిన, ఖాళీ స్థలాలో పార్క్ రూమ్‌ల నిర్మాణం, ఆక్రమణలను తొలగించి, బజారులను ఏర్పాటుచేసి అద్దెలకు ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చునని పాఠశాలలకు శాశ్వత భవనాలను నిర్మించి పొదుపు చేయడం ద్వారా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ధనాన్ని సమకూర్చుకోవచ్చునని సూచించారు.

ఆర్. డి. ఓ. శ్రీ ఎస్. నాగభూషణరావు ప్రసంగిస్తూ తుపానువల్ల గృహాలను కోల్పోయిన పేదలకు అయిదు లక్షల రూపాయల వ్యయంతో గృహనిర్మాణం చేస్తున్నామని, దానితో పట్టణంలో మురికివాడల బెడదపోగలదని, ఈ కార్యక్రమానికి కలెక్టరు తగిన నిధిని మంజూరుచేశారని తెలివారు.

శ్రీ కె. కోటేశ్వరరావు హాట్టాపుతూ, అభివృద్ధికి స్పెషల్ ఆఫీసరు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

మీతవాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పోపూరి ఫిర్యాదుం ప్రసంగిస్తూ, కౌన్సిల్ పున్నప్పుడు చేయలేని అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు స్పెషల్ ఆఫీసరు హయాంలో జరిగాయని, పాలు పడి, ఆధునాతనంగా తయారయిన గాంధి పార్కును సుందరవనంగా చేశారని, శిథిలావస్థలో పున్న మునిసిపల్ సత్రాన్ని మరమ్మతులు చేయించి వసతి గృహంగా మార్చి వసతులను కల్పించారని, ఆయన కృషికి ప్రజాప్రతినిధులు అభినందించవలెనని వక్కాణించారు.

అనధికారులు తగిన సహకారం ఇవ్వకపోగా అధికారుల విధి నిర్వహణంలో జోక్యం చేసికొనడంవలన పట్టణాభివృద్ధికి ఆటంకంగా పున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఇ. రామచంద్రన్ కృతజ్ఞతాభినందనలతో సభ విజయవంతంగా ముగిసినది

విజయవాడ, గుంటూరు శ్రీ సంబూద్రిపాద్ కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 16— మాజీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఉదయం సెకండ్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ వస్తారు.

మధ్యాహ్నం రెండు గంటలకు మంతెనవారి గ్రంథాలయంలో పట్టణం మేధావులతో సమావేశంలో ప్రసంగిస్తారు. అనంతరం గుంటూరు వెళ్ళి అక్కడ బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

ఫిబ్రవరి 18 వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు విజయవాడ శ్రీ దుర్గాభవన్ హాలులో జరిగే ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తారు, అదే రోజు ఖమ్మం వెడతారు.

భీమవరం, ఫిబ్రవరి 16— ఇక్కడి స్వర్ణకార సంఘంవారు శ్రీ నగుల నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులు శ్రీ రామోజు చిట్టబ్బాయి, ఉపాధ్యక్షులు శ్రీ కొమ్మోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ ముదపాక పాండురంగాచార్యులు, సహాయ కార్యదర్శి శ్రీ గన్నవరపు సుబ్రహ్మణ్యాచార్యులు, కోశాధికారి శ్రీ కొచ్చెర్ల సోమేశ్వరరావు.

ఆకాశవాణి

బుధవారం, ఫిబ్రవరి 18

విజయవాడ

(మీ 357.1 840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6.50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 8.15 అంగ్లంలో వార్తలు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనితావాణి 1.30 అంగ్లంలో వార్తలు, 1.40 పసిడి పంటలు 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 వి. విజయలక్ష్మి 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్య బృందం, 6.25 వ్యవసాయదారులకు, 6.30 మధువన్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 9.00 అంగ్లంలో వార్తలు, 9.45 లలిత సంగీతం 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.25 వందెమాతరం, 6.30 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వయొలిన్ 7.45 సంకీర్తనం 8.15 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనితావాణి 1.30 అంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సమాప్తి సా॥5.55 ప్రసారవిశేషాలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులోవార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 చిత్రసీమ, 7.45 శ్రావణమేఘం నాటిక, 8.45 ప్రసంగం, 9.00 అంగ్లంలోవార్తలు, 9.15 నడుస్తున్న చిరిత్ర, 10.35 వాతావరణ సూచన. జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1065) కిలోసై

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 అంగ్లములోవార్తలు, 6.45 సుగంధసంగీత. 2.20 చిత్రపటసీ. 2.10 ఉర్దూలో వార్తలు, 2.30 ఉన్నతవారశాలలకు, 8.00 కన్నడం, 8.45 హిందీలో వార్తలు, 9.00 చిత్రపటసీ 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం, 10.55 అంగ్లంలో వార్తలు, మ॥ 1.00 శ్రీలకు, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి సా॥ 5.30 కార్మికులక్రమం, 6.00 విరామ సంగీతం 6.15 కార్యక్రమ వివరణ, 6.30 వాద్యసంగీతం, 6.45 చిత్రగానం, 7.30వ్యవసాయదారులకు, 8.00 నాటిక, 8.30 పాటలు 9.00 అంగ్లంలో వార్తలు 10.00 చిత్రగానం, 10.30 వార్తలు, 11.00 జన గణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 (మీ 1420 కిలోసై)

ఉ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాస్ ఎవలె, 8.15 అంగ్లంలో వార్తలు, మ 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగు వార్తలు,సా॥ 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎవలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సరస్వతీశ్రీనివాసన్,8.00 చిత్రగానం 9.00 అంగ్లంలో వార్తలు, 10.30 అంగ్లంలో

నిరోధ్

కుటుంబ నియంత్రణను సులభం చేస్తుంది

నిరోధ్ పురుషుల గర్భనిరోధానికి వుపయోగించే రబ్బరు తొడుగు. ప్రపంచమంతటా పురుషులు దీనిని

ఆస్తి, ప్రాథమిక హక్కుల సవరణకు ప్రభుత్వ యోచన

బందరులో శ్రీ సి.డి. దేశ్‌ముఖ్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఫిబ్రవరి 16 —

రాజ్యాంగంలో ఆస్తి హక్కులను, ప్రాథమిక హక్కులను సవరించవలెనని ఆలోచించడం హానికరమని మొన్న ఇక్కడ శ్రీ సి. డి. దేశముఖ్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈనాడు దేశంలో జరిగే అనర్థాలన్నింటికి కారణం మధ్య తరగతి ప్రజలు తమకు కానట్టు ఏదీ ఎట్టించుకొనకపోవడమే అని, ఈ తరగతివారు పరిస్థితులను జాగ్రత్తగా అర్థంచేసుకుని తగిన విధంగా ప్రమేయం కల్పించుకోవడం అవసరమని స్థానికరోటరీ, లయన్సు క్లబ్బుల సంయుక్త సమావేశంలో ఆయన అభిభాషించారు.

లేడీస్ క్లబ్బులో దేశ్‌ముఖ్ దంపతులకు సన్మానం జరిగినది.

లయన్స్ అధ్యక్షులు శ్రీ వి. వి. నరసింహారావు, రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఎల్. పి. ఎస్, పాండురంగారావు సన్మాన పత్రాలను సమర్పించారు.

"మనం కోరే సంక్షేమ రాజ్యాన్ని సాధించడానికి స్థాయంకుల జాతీయకరణ అవసరం లేదు. సోషల్ కంట్రోల్ సరిపోతుంది. తొందరపాటుతో చేసే పనులవల్ల వచ్చే ఫలితాలు గత వారం బ్యాంకుల జాతీయకరణ చట్టం చెల్లనేరదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల విదితమవుతున్నవి. పరిస్థితులను యథాతథంగా తీసుకోవాలే కాని సుప్రీం కోర్టుకు ఉద్దేశాలను ఆపాదించడం ద్రోహం అవుతుంది" అని ఆయన చెప్పారు.

పాశ్చాత్య, సోషలిస్టు దేశాలలో కూడా ఇంతకాలం గడిచిన తరువాత వ్యక్తికి ఆస్తి హక్కు తిరిగి సంక్రమింపచేయడం చూస్తున్నామని, ఏదో విధంగా, ప్రతివ్యక్తి ఎంతో కొంత ఆస్తిహక్కు కలిగివుంటాడని, తమ సంక్షేమాన్ని కాపాడుకోవడానికి మధ్య తరగతి వారు జాగ్రత్త తీసుకోవలెనని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, రోటరీ, లయన్స్ క్లబ్బులు సంక్షేమ కార్యక్రమాలలో ఉదారంగా తోడ్పడుతున్నాయన్నారు.

శ్రీ అచంట రాంజీరావు వందన సమర్పణం చేశారు.

"బెల్గామ్ విభజన అంగీకరించను"

మైసూరు ముఖ్యమంత్రి స్పష్టీకరణ

బెల్గామ్, ఫిబ్రవరి 16— బెల్గామ్‌లో "లిన్" ఏర్పడడం అనుమతించడానికి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఇక్కడ స్పష్టీకరించారు.

బెల్గామ్‌ను విభజించాలని ఒక కేంద్ర మంత్రి అరు నెలల క్రితం సూచించారని ఆయన పేర్కొన్నారు.

అయితే ఆ కేంద్ర మంత్రి పేరు ఏదో వెల్లడిచేయడానికి ముఖ్యమంత్రి ఇష్టపడలేదు.

మహాజన్ కమిటీ సిఫారసులను అమలుపరచడంలో మైసూరు ఓర్మిని ఇంకా పరీక్షపెట్టవద్దని శ్రీ వీరేంద్ర కేంద్రాన్ని కోరారు.

మైసూరు ముఖ్యమంత్రిగా తాను బెల్గాం విభజనకాని, మహారాష్ట్ర విలీనకాదాన్నికాని జరుగనీయబోనని శ్రీ వీరేంద్రపాటిల్ ఉద్ఘాటించారు. కర్నాటక్‌లోనే వుంటుందని స్పష్టీకరించారు.

పరిపాలనా సౌకర్యాల కోసం రాష్ట్రాల పునర్విభజన

ఆర్థికాంశాలనుంచి విరమించాలని శ్రీ జయప్రకాశ్ సూచన

గుంటూర్, ఫిబ్రవరి 16—అయ్యర్, విచారణ కమిషన్లు నేర మార్గాలు మంత్రులు, రాజకీయాలనుంచి విరమించి, సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ

రాజకీయ జీవితం పరిశుభ్రంగా ఉండాలంటే వీలుగా అటువంటివారు స్వల్పకాలం రాజకీయాల నుంచి విరమించేటట్టు రాజకీయ పార్టీలు చేయాలనికూడా ఆయన అన్నారు.

అధికార దాహంతో, రాజకీయ పార్టీలు కాళ్ళ వాదపొత్తులు ఏర్పాటుచేసుకోవడం వల్ల ప్రజలకు బాధలు కలుగుతున్నాయని శ్రీ జయప్రకాశ్ విమర్శించారు.

నిన్న ఇక్కడ "భారత దేశంలో పార్టీ రహిత ప్రజాస్వామ్యం భవిష్యత్తు" అనే అంశంపై జరిగిన గోష్ఠిలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ ఆయన ఈ విషయం చెప్పారు. ఆ గోష్ఠికి బిహార్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి. ఎస్. ముహర్ అధ్యక్షత వహించారు.

ప్రస్తుత రాజకీయ వ్యవస్థవల్ల వచ్చే చెడులను తొలగించడానికి భారతదేశంలో "పార్టీ రహిత ప్రజాస్వామిక ప్రభుత్వం" ఏర్పాటుచేయాలని ఆయన చెప్పారు.

కాకినాడ బార్ అసోసియేషన్‌లో ప్రసిద్ధ న్యాయవాది కీర్తిశేషుడు శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య నాయుడు చిత్రపటాన్ని హైకోర్టుజడ్జి శ్రీ చిన్నప్పరెడ్డి ఆవిష్కరించినప్పటి దృశ్యం

క్రీడాభిరామం

మొయినుద్దౌలా గోల్డ్‌కప్ మోడి జట్టు కైవసం

హైదరాబాద్, ఫిబ్రవరి 16—

మొయినుద్దౌలా గోల్డ్‌కప్ టోర్నమెంట్స్ ఫైనల్ మ్యాచిలో మోడి జట్టు హైదరాబాద్ జట్టుపై విజయం సాధించింది.

ఆట నాలుగవ రోజు మధ్యాహ్నానికి అయిదు వికెట్ల అధిక్యంతో మోడి జట్టు విజయం సాధించింది.

నిన్న సాయంత్రం ఆట విరామసమయానికి తమ రెండవ ఇన్నింగ్స్ 186 పరుగులు చేసిన మోడి జట్టు నేడు మిగిలిన 88 పరుగులు చేసింది.

మోడి జట్టులో నేటి ఉదయం రెండు వికెట్లు పడిపోయినవి.

ఫైనల్ స్కోరు: హైదరాబాద్ జట్టు 275, 206.

మోడి జట్టు: 208. అయిదు వికెట్లకు 274.

బ్యాడ్మింటన్ జాతీయ ఛాంపియన్‌షిప్ ఆంధ్రకైవసం

ముడిగిరి, ఫిబ్రవరి 16— ఇక్కడ జరుగుతున్న 15 వ జాతీయ బాడ్మింటన్ పోటీలలో ఆంధ్రజట్టు ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నది ఆంధ్రజట్టు గత సంవత్సరం విజేతలైన రైల్వేల జట్టును రెండు, ఒకటి తేడాతో ఓడించింది.

మొదటి గేమ్‌లో ఓడిపోయినప్పటికి తరువాత పుంజుకుని బాగా ఆడారు.

స్కోరు వివరాలు: 20-29, 29-10 29-16.

హిందీకి అధికార భాషా ప్రతిపత్తి

రాజ్యాంగంలో మార్పుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డి. ఎం. కె. కి కామరాజ్ సూచన

కోయంబత్తూర్, ఫిబ్రవరి 16—

భారత రాజ్యాంగంనుంచి హిందీకి అధికారభాష ప్రతిపత్తిని కల్పించే అధ్యాయాన్ని తొలగించవలసిందిగా కేంద్రాన్ని ఒత్తిడి పెట్టాలని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ డి. ఎమ్. కె. ప్రభుత్వాన్ని కోరారు.

తమిళనాడు విద్యార్థి సమాఖ్య అధ్వర్యాన ఏర్పాటైన జిల్లా విద్యార్థి సదస్సులో ప్రసంగిస్తూ, డి. ఎం. కె. ప్రభుత్వం భాషా విధానంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడితీసుకురాని పక్షంలో విద్యార్థులు మౌనంగా తమ కేమీ పట్టనట్టు నిర్లిప్తత వహించారాదని శ్రీ కామరాజ్ హెచ్చరించారు.

కోయంబత్తూరు, నీలగిరి జిల్లాల నుంచి రెండువేల మంది విద్యార్థులు హాజరైన ఈ సమావేశంలో హిందీకి అధికార భాష ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగంలోని అధ్యాయన్ని తొలగించాలని కేంద్రాన్ని వత్తిడి చేయవలసిందిగా డి. ఎమ్ కె. ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేసింది.

హిందీకి ఇతర భాషలకంటె ఎక్కువ అధికారం కల్పించే ఈఅధ్యయాన్ని తొలగించాలని తీర్మానంలో వివరించారు. ఇందుకు పార్లమెంటులో తమ పార్టీకి గల బలాన్ని డి. ఎమ్. కె. వినియోగించుకోవాలని తీర్మానం సూచిస్తున్నది.

(రాజ్యాంగంలోని ఈ అధ్యాయాన్నితొలగించాలని కోరుతూ తీర్మానం ప్రతిపాదించకుండా, లేదా డి. ఎం. కె. అట్టి తీర్మానం ప్రతిపాదించినట్లయితే దానిని బలపరచడంకాని చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణాధి శ్రీ కామరాజ్‌ను గత వారం సవాల్ చేసివున్నారు. ఈ విషయంలో సమాధానం ఒక వారంలోగా చెప్పవలసిందని ఆయన అప్పుడు సూచించారు.)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవల అనుసరిస్తున్న విధానాలు ప్రజాస్వామ్య విరుద్ధమైనవిగా వుంటూ, జాతి సమైక్యతకు భంగం కలిగించేవిగా వుంటున్నాయని శ్రీ కామరాజ్ విమర్శించారు. అధికార దాహంతో ప్రధాని దేశాన్ని నియంతృత్వంవైపు నడిపిస్తున్నారని, ఈ ధోరణిని అరికట్టడం అత్యవసరమని శ్రీ కామరాజ్ అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ గుప్తా ప్రభుత్వాన్ని పడగొట్టే నిమిత్తం శ్రీ చరణ్‌సింగ్‌ను తమ వర్గంవైపు త్రిప్పుకోవడానికి ఎదాని చూపిన "ఎత్తుగడల"ను ఆయన ఖండించారు.

హౌసింగ్ బోర్డుకు అయిదు కోట్లు

కేంద్రం నుంచి లభించగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16—భూములను అభివృద్ధిపరచి ప్రజలకు అమ్మడానికి, కేంద్ర ప్రభుత్వం ఒక రివాల్వింగ్ నిధిని ఏర్పాటు చేసింది. ఆ నిధి నుంచి ఆంధ్రప్రదేశ్ అయిదు కోట్లు సొమ్మును అభిస్తున్నది.

బ్రహ్మపురి (కుక్కట్‌పల్లి) విశాఖపట్నం, విజయవాడలలో భూములను అభివృద్ధి పరచేందుకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డుకు ఈ మొత్తాన్ని ఇస్తారు.

ఒకటి రెండు నెలలలో ఈ మొత్తం అందుతుంది. ఈ నిధి భూముల అభివృద్ధికే హెచ్చించబడుతుందికాని గృహ నిర్మాణాల కోసం మాత్రం కాదని హౌసింగ్ బోర్డు చైర్మన్ శ్రీ రాఘవరెడ్డి చెప్పారు.

జీవిత భీమాసంస్థ, ప్రజలనుంచి అప్పులు సేకరించడం ద్వారా ఇండ్లు నిర్మించడం జరుగుతుందని ఆయన వివరించారు.

కోటి రూపాయల మేరకు ప్రజల నుంచి అప్పులు తీసుకొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతికొరకు వేచివున్నట్టు ఆయన తెలియజేశారు.

హైదరాబాదు, సికింద్రాబాదు జిల్లాలలో ఇండ్లు నిర్మించేందుకు ఈ సొమ్మును ఉపయోగిస్తారని ఆయన చెప్పారు.

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి16—

వెండి 1 కిలోగ్రాము	480-00
10 గ్రాములు	4-85

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	660-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	600-00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల	75 కి. గ్రాం.	41-00
నెంబట్ల		48-00

బియ్యం (కొత్తవి)

అక్కుపట్ల	100 కి. గ్రా	88-00
నెంబట్ల		130-00

అపరాలు (పాతవి)

కందులు	90-00

బిజ్‌నూరు వద్ద 9 మంది సజీవసమాధి

బిజ్‌నూరు, ఫిబ్రవరి 16— ఇక్కడకు సుమారు 30 మైళ్ళ దూరంలోవున్న మీరగర గ్రామంలో మట్టిగడ్డ ఇండ్లపడగా తొమ్మిది మంది సజీవ సమాధి అయినట్టు, ఒకనిని మాత్రం ప్రాణాలతో బయటకు తీసినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటన నిన్న జరిగింది.

నడిబడ్డున మట్టిగోడ్డు తూలుతుండగా ఒక్కసారి మట్టి కాలిపైపడి ఈ దుర్ఘటన జరిగింది.

మినుములు	100-00
పెసలు	98-00
శనగలు	120-00
పేరుశనగకాయ	—
పేరుశనగ ఎప్పు	—
పేరుశనగ నూనె	432-00





కిర్లోస్కర్ ఇంజన్ పంపింగ్ సెట్స్

అంటే
అప్పు పొందటానికి
గొప్ప తాకట్టు,
అప్పు తీర్చటానికి
గొప్ప హామీ



అందువల్లనే, కిర్లోస్కర్ ఇంజన్ పంపింగ్ సెట్ కొనేందుకు బాంకుల నుండి అప్పులు తేలికగా లభిస్తాయి. కారణం:

- బలిష్ఠంగా నిర్మించబడింది
- ఇబ్బంది పెట్టకుండా ఎంత కాలమైనా పని చేస్తుంది
- అవసరైన విడి భాగాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతాయి
- అమ్మకం తరువాత సేవకోసం దేశం నలుమూలలా సదుపాయాలున్నాయి

బాంకుల నుండి అప్పులు పొందే విషయంలో పూర్తి వివరాలు మీ ప్రాంతంలో ఉన్న మా డీలర్లను అడిగి తెలుసుకోండి. మీకు కావలసిన సలహాలు, సహాయం మీకు వారినుండి లభిస్తుంది.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
ఉద్యోగ్ భవన్, తిలక్ రోడ్, పూనా-2

డిపో అండ్ బ్రాంచి ఆఫీసు 338/2 అండ్ 3, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఆం ప్ర.)

డీలర్లు : విజయనగరం—మెస్సర్స్ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., దాదా గార్డెన్స్. * శ్రీకాకుళం—మెస్సర్స్ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., మెయిన్‌రోడ్. * రాజమండ్రి—మెస్సర్స్ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., మెయిన్ రోడ్. * విజయవాడ—మెస్సర్స్ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., రాజేంద్రప్రసాద్ రోడ్. * కర్నూలు—మెస్సర్స్ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., బస్ స్టాండ్. * అనకాపల్లి—ది సన్ ఇంజనీరింగ్ కం., జి. టి. రోడ్. * కాకినాడ—శ్రీ దత్తాత్రేయ ఇంజనీరింగ్ కం., మెయిన్ రోడ్. * నిడదవోలు—మెస్సర్స్ శ్రీ వీరభద్ర బదన్ ఫాండ్రీ, ఒనిపిరెడ్డి పేట. * ఏలూరు—మెస్సర్స్ లూనాని కమర్షియల్ కార్పొరేషన్, పవర్‌పేట. * గుంటూరు—మెస్సర్స్ శివా ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్. * తాడేపల్లి—మెస్సర్స్ రెడ్డి & కం., స్టేషన్ రోడ్. * అనంతపురం—మెస్సర్స్ రెడ్డి & కం., సుభాస్ రోడ్, ఎక్స్‌టెన్షన్స్. * నెల్లూరు—మెస్సర్స్ విక్టరీ ట్రేడర్స్, పుదేదారుపేట. * కావలి—మెస్సర్స్ విక్టరీ ట్రేడర్స్, ట్రంక్ రోడ్. * కడప—మెస్సర్స్ మునగా ఏజెన్సీస్ బి.కె.యం. స్ట్రీట్. * చిత్తూరు—మెస్సర్స్ శ్రీ వినాయక ఇంజనీరింగ్ కం., పొన్నియమ్మన్‌కోయిల్ వీధి. * సర్వారావుపేట—మెస్సర్స్ శివా ఇంజనీరింగ్ కం., గుంటూరు రోడ్.

Printed and Published by K L.N Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor : Narla VenkateswaraRao.